## యాడారం గ్రామంలో నర్సరీని సందర్శించిన డిఆర్‌డిఓ పద్మజారాణి



యాడారం గ్రామంలో హరితహారం నర్సరీని సందర్శించి పరిశీలించిన డిఆర్‌డిఓ పద్మజారాణి, పాల్గొన్న ఎంపిఓ బి.రవి, పంచాయతీ కార్యదర్శి భాస్కర్, తదితరులు

**శామీర్‌పేట, ఏప్రిల్ 21, ప్రభాతవార్త**

యాడారం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న హరితహారం నర్సరీని జిల్లా డిఆర్‌డిఓ పద్మజారాణి సందర్శించి పరిశీలించారు. శుక్రవారం శామీర్‌పేట మండలంలోని యాడారం గ్రామంలోని నర్సరీని ఆమె సందర్శించి పరిశీలించారు. మొక్కల పెంపకం కోసం నర్సరీని పెంచటానికి కృషి చేయాలని ఆమె సూచించారు. నర్సరీలో మొక్కలకు నీరును అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శామీర్‌పేట మండల ఎంపిఓ బి.రవి, గ్రామపంచాయతీ కార్యదర్శి భాస్కర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

## గుండెపోటుకు గురైతే సీపీఆర్ చేయాలి



గుండెపోటు వస్తే చేయాల్సిన చర్యలపై అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారులు

**షాబాద్, ఏప్రిల్ 21, ప్రభాతవార్త :**

గుండెపోటుకు గురైన వ్యక్తికి సీపీఆర్ చేసి విలువైన ప్రాణాలను కాపాడుకోవచ్చునని డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో దామోదర్ తెలిపారు. శుక్రవారం షాబాద్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో, చందన్‌వెల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో గుండెపోటుకు గురైన వ్యక్తికి సీపీఆర్ చేయడంపై ప్రజాప్రతినిధులు, అధికారులకు, ఆశావర్కర్లకు, అంగన్‌వాడీ టీచర్లకు శిక్షణ ఇచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... వయస్సుతో నిమిత్తం లేకుండా చిన్న, పెద్ద తేడాలేకుండా గుండెపోటు వస్తూ ఆందోళన కలిగిస్తుందన్నారు. ప్రతి ఒక్కరికి దీనిపై అవగాహన కలిగి ఉండి, వచ్చిన వెంటనే చేయాల్సిన సపరివర్యాలను తెలుసుకుంటే విలువైన ప్రాణాలను కాపాడుకోవచ్చునని తెలిపారు. అందుకు ప్రతి ఒక్కరు సీపీఆర్‌పై అవగాహన కలిగి ఉండాలన్నారు. మన కుటుంబ సభ్యులైన తెలిసిన వారైన తెలియని వారైన ఎవరైనా గుండెపోటుకు గురైనట్లు తెలిస్తే వారికి సీపీఆర్ చేసి వెంటనే ఆసుపత్రికి తరలిస్తే వారి విలువైన ప్రాణాలను నిలబెట్టిన వారమవుతామన్నారు. అందుకోసం తెలంగాణ ప్రభుత్వం సీపీఆర్‌పై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అభివృద్ధి చెందిన దేశాల్లో వందమంది గుండెపోటుకు గురైతే 90మంది వరకు సీపీఆర్‌తో బ్రతకగలుగుతున్నారన్నారు. సకాలంలో వారికి ప్రాథమిక చర్యలు తీసుకోవడంతోనే సాధ్యమవుతుందన్నారు. కానీ మనదేశంలో 70మంది వరకు సకాలంలో సీపీఆర్‌లు అందక ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. దాన్ని అధికమించేందుకు ఈకార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ కోట్ల ప్రశాంతిమహేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ శేఖర్‌రెడ్డి, ఎంపీడీవో అనురాధ, తహసీల్దార్ సైదులుగౌడ్, సీహెచ్‌వో గోపాల్‌రెడ్డి, డాక్టర్లు వరలక్ష్మి, శ్రీనివాస్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు తదితరులు ఉన్నారు.

### చేవెళ్లలో జరిగే బిజెపి బహిరంగ సభను విజయవంతం చేయండి : విజయ్ కుమార్

**శంషాబాద్ ఏప్రిల్21,ప్రభాతవార్త :**

ఆదివారం చేవెళ్ల గడ్డపై జరిగే బిజెపి భారీ బహిరంగ సభను విజయవంతం చేయడానికి పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని బిజెపి చేవెళ్ల నియోజకవర్గం నాయకుడు వర్రి తులసి రామ్ విజయ్ కుమార్ పిలుపునిచ్చారు.ఆదివారం జరిగే బహిరంగ సభకు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా,బిజెపి వివరాల ఇంచార్జ్ తరుణ్ చుగ్,కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్ రెడ్డి,రాష్ట్ర బిజెపి చీఫ్ బండి సంజయ్ కుమార్,పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్,రాజ్యసభ సభ్యుడు డాక్టర్ లక్ష్మణ్,మాజీ ఎంపి విజయశాంతి,కేంద్ర రాష్ట్ర నాయకులు హాజరయే బహిరంగ సభకు బిజెపి కార్య కర్తలు ప్రజలు భారీ సంఖ్యలో తరలిరావాలని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# యువత లక్ష్యంతో ముందుకు వెళ్లాలి

**-గ్రంథాలయంలో అదనంగా 100కుర్చీలతో పాటు వైఫై సౌకర్యం**

**- జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి**



**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**

యువత లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకు సాగితే ఏదైనా సాధించవచ్చని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అన్నారు.శుక్రవారం వికారాబాద్ జిల్లా గ్రంథాలయాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించడం జరిగింది.రాష్ట్ర ప్రభుత్వం వివిధ శాఖల్లో ఉద్యోగాల భర్తీకై నోటిఫికేషన్లు జారీ చేయడంతో గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సంసిద్ధమవుతున్న యువతి,యువకులతో కలెక్టర్ మాట్లాడుతూ... నిరుద్యోగ యువత ఆత్మవిశ్వాసం ,పట్టుదలతో చదివినట్లయితే విజయం మిమ్మల్ని ఖచ్చితంగా వరిస్తుందని తెలిపారు.ప్రభుత్వం ఉద్యోగం సంపాదించిన వారికి సమాజంలో వ్యక్తి విలువలు పెరుగుతాయని అన్నారు.వ్యక్తిగత కుటుంబ సమస్యలను పక్కనపెట్టి ముందుకు నడవాలని సూచించారు.సమస్యలేని ఒక తుఫాన్ లాంటివని గుర్తించి ఉద్యోగం సాధించే దిశగా మీ కృషి ఉండాలని ఆయన సూచించారు. కచ్చితంగా ఉద్యోగం సంపాదిస్తాను అనే నమ్మకం విశ్వాసంతో మిమ్మల్ని ఉత్సాహంగా చదువును ఎక్కడ ఆపకుండా ముందుకు వెళ్లాలని కలెక్టర్ సూచించారు.మీలో మీరే పోటీ కాకుండా పట్టణ ప్రాంతాల్లో శిక్షణను తీసుకుంటున్న వారిని కూడా దృష్టిలో పెట్టుకొని పోటీ పరీక్షలకు సిద్ధం కావాలని ఆయన తెలిపారు.పోటీ పరీక్షలకు సిద్ధం అవుతున్నామంటే యుద్ధం చేస్తున్నామనే విషయాన్ని గుర్తించాలని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు.ప్రతి సబ్జెక్టును నామమాత్రంగా కాకుండా అర్థమయ్యేలా చదవాలని తెలిపారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న క్రమంలో మొబైల్ వాడకాన్ని కూడా తగ్గించాలని తెలుపుతూ..కొన్ని త్యాగాలు చేస్తేనే మనకు మంచి ఫలితాలు వస్తాయని కలెక్టర్ హితవు పలికారు.ఎలాంటి అపోహాలకు తావునీయకుండా విశ్వాసంతో ముందుకు సాగి అధిక ఉద్యోగాలు సంపాదించి జిల్లాకు మంచి పేరు తీసుకుని రావాలని ఆకాంక్షిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.

**జిల్లా గ్రంథాలయం ఉదయం 8 నుండి రాత్రి 8 వరకు**

**తెరచి ఉంచాలి : జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి**

నిరుద్యోగ యువతి,యువకుల అభీష్టం మేరకు జిల్లా గ్రంథాలయం ఉదయం 8 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు తెరిచి ఉంటుందని ఆయన తెలిపారు.పోటీ పరీక్షలకు అందరికీ ఉపయోగపడే విధంగా మీరు సూచించిన స్టడీ మెటీరియల్ సమకూర్చడం జరుగుతుందని కలెక్టర్ హామీ ఇచ్చారు.అభ్యర్థులు మౌలిక సదుపాయాలతో పాటు ఇంటర్నెట్ వైఫై సౌకర్యాన్ని కల్పించాలని కలెక్టర్‌ను కోరగా ఏర్పాటు చేస్తామని ఆయన అన్నారు.గ్రంథాల ఆవరణలోకి అదనంగా 100కూర్చీలు,ప్యాడ్స్ తెప్పించాలని గ్రంథాలయ కార్యదర్శి సూచించారు.గ్రంథాలయ నిర్వహణ విషయంలో సిబ్బంది కొరత ఉంటే తాత్కాలికంగా సిబ్బందిని నియమించుకున్నట్లయితే జీతం చెల్లించడం జరుగుతుందని దీనికి వెంటనే పూనుకోవాలని కార్యదర్శిని ఆదేశించారు.కలెక్టర్‌తో పాటు జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పి.సురేష్ బాబు,గ్రంధాల సిబ్బంది ఉన్నారు.

## పవిత్ర రంజాన్ ఇఫ్తార్‌తో మతసామరస్యం

**-ఘట్‌కేసర్‌లో ఇఫ్తార్ విందు**



ఘట్‌కేసర్ జామియా మస్జీదులో జరిగిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న టీపీసీసీ ఉపాధ్యక్షులు వజ్రేశ్‌యాదవ్, ముత్యాలుయాదవ్

**ఘట్‌కేసర్, ఏ ప్రిల్ 21, ప్రభాతవార్త:**

రంజాన్ మాసంలో ముస్లీం సోదరులు భక్తి, శ్రద్దలతో ఉపవాసదీక్షలు చేపట్టి అల్లా అనుగ్రహం పొందుతారని టీపీసీసీ ఉపాధ్యక్షులు-మేడ్చల్ నియోజకవర్గ సమన్వయకర్త తోటకూర వజ్రేశ్‌యాదవ్ అన్నారు. రంజాన్ సందర్భంగా ఘట్‌కేసర్‌లోని జామియా మస్జీదులో సాయంత్రం నిర్వహించిన ఇఫ్తార్ విందులో ఆయన ముఖ్య అతిథిగా పాలొ్గన్నారు. ఘట్‌కేసర్ మాజీ వార్డుసభ్యులు మామిండ్ల ముత్యాలు యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్‌లో వజ్రేశ్‌యాదవ్ ప్రత్యేక ప్రార్ధణల అనంతరం ముస్లీం సోదరులకు పళ్లు తినిపించి ఉపవాసదీక్షలను విరమింపజేశారు. ఇఫ్తార్‌లో హిందూ, ముస్లీంలు కలిసి పాల్గొనడం ద్వారా మతసామరస్యం పెంపొందుతుందని ఆయన పేర్కొన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వ హాయాంలో మైనారిటీ సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేశారని ఆయన పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కర్రె రాజేశ్, బోడుప్పల్ ఎంసీ కార్పొరేటర్ తోటకూర అజయ్‌యాదవ్, ఎంపిటిసి పులకంటి భాస్కర్‌రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొత్త సుశాంత్‌గౌడ్, ఘట్‌కేసర్ మున్సిపల్ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డి, వార్డుసభ్యులు రడమల్ల బోజిరెడ్డి, పట్టణ అధ్యక్షులు వుల్లి అంజనేయులు, చౌదరిగూడ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు కట్ట అంజనేయులుగౌడ్, మైసమ్మగుట్ట మాజీ చైర్మన్ మామిండ్ల చిత్తారియాదవ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కేశపావుల వినోద్‌కుమార్, మస్జీదు కమిటీ అధ్యక్షులు సయ్యద్ అబ్దుల్ అజీజ్, సభ్యులు ఎం.అబ్దుల్‌ఖయ్యూమ్, ఎంఎ.రహమాన్, ఫారూఖ్, ఎండి.షఫీ, సయ్యద్ హసన్, ఎస్‌కె.నజీర్, ఎస్‌కె.నభీ, ఖాజా, నాయకులు బొక్క సత్తిరెడ్డి, మామిండ్ల కార్తీక్‌యాదవ్, కె.నర్సింగ్‌రావు, బి.దావిద్‌రెడ్డి, సురేశ్‌గౌడ్, ఫయిమ్, ఖలీల్‌అక్రమ్, మల్లేశ్, మధు తదితరులు పాల్గొన్నారు.

## సీహెచ్‌సీలో రోగనిర్దారణ పరీక్షలు చేయాలి

**-వైద్యసేవలపై నిర్లక్ష్యం వద్దు: ఎంపిపి**

**ఘట్‌కేసర్, ఏప్రిల్ 21, ప్రభాతవార్త:**

ఘట్‌కేసర్ సామాజిక ఆసుపత్రిలో రోగులకు వైద్య సేవలు, మందులు ఇవ్వడంతో నిర్లక్ష్యం చేస్తున్నారని ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఘట్‌కేసర్ కమ్యూనిటీ ఆసుపత్రిని శుక్రవారం సాయంత్రం ఆయన సందర్శించారు. పలు వార్డులను సందర్శించి రోగులతో మాట్లాడి వైద్య చికిత్సలు అందిస్తున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో సరైనా వసతులు లేవని రోగులకు అవసరమైన మందులు అందుబాటులో లేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. నిత్యం 400 నుంచి 500 మంది రోగులు వైద్యం కోసం ఆసుపత్రికి వస్తున్నారని రోగనిర్ధారణ పరీక్షలు ఆసుపత్రిలో చేయకపోవడంతో బయట డబ్బులు వెచ్చించి చేసుకుంటున్నారని ఆర్థికంగా రోగులకు ఇబ్బందులు ఎదురౌవుతున్నాయని తెలిపారు. ఆసుపత్రి స్థాయి పెరిగినప్పటికి ఇక్కడ తెలంగాణ డయాగ్నోస్టిక్ సెంటర్ ఏర్పాటు చేయకపోవడంతో బయట పరీక్షలు చేయించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. డయాలసిస్ సెంటర్ అందుబాటులోకి తెచ్చినందుకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. వంద పడకల ఆసుపత్రిని నిర్మించేందుకు మంత్రి మల్లారెడ్డి చొరవ చూపాలని ఎంపిపి కోరారు.



ఘట్‌కేసర్ సీహెచ్‌సీలో రోగులతో మాట్లాడుతున్న ఎంపిపి సుదర్శన్‌రెడ్డి

## రైతుల మేలు కోసమే ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం : ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

**తలకొండపల్లి ఏప్రిల్21,ప్రభాతవార్త :**

రాష్ట్రంలో రైతులు పండించిన వరి ధాన్యాన్ని మొత్తం రైతులు మేలు చేకూర్చే విధంగా ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు.శుక్రవారం తలకొండపల్లి మండల కేంద్రంలో , మరియు పడకల్ గ్రామంలో దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం రైతుల దురదృష్టం గుర్తుంచుకొని రైతులు పండించిన పంటను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు.మునుపెన్నడు ఏ ప్రభుత్వం చేయని విధంగా రాష్ట్రంలోని కెసిఆర్ ప్రభుత్వం రైతులకు అన్ని రకాల మేలు సమకూరుస్తుందన్నారు.

**గోదాం నిర్మాణానికి భూమిపూజ**

తలకొండపల్లి మండల కేంద్రంలో శుక్రవారం కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ చేతల మీదుగా గోదాం నిర్మాణానికి భూమిపూజ,శంకుస్థాపన చేశారు.75లక్షల రూపాయలతో నిర్మించే గోదాం పనులకు కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మండలంలోని రైతులందరికి ఉపయోపడే విధంగా గోదాం నిర్మించనున్నట్లు ఆయన తెలిపారు.త్వరతగతిన పనులు పూరినత చేసి త్వరలో ప్రారంభం చేయనున్నట్లు తెలిపారు.ప్రభుత్వం ఇంకా అవసరమగు నిధులు అందజేస్తుందని తెలియజేశారు.అంతముందుకు సింగల్ విండో చైర్మన్ గట్ల కేశవరెడ్డి ఆధ్వర్యంలో అతిథులందరికీ ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జడ్పీటిసి ఉప్పల వెంకటేష్,ఎంపిపి తిరుమణి నిర్మల శ్రీశైలం గౌడ్,ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎంపిపి సిఎల్ శ్రీనివాస్ యాదవ్,సర్పంచ్‌లు రమేష్ ,లలిత జ్యోతయ్య,స్వప్న భాస్కర్ రెడ్డి,భక్తి కుమార్,ఎంపిటిసిలు జోగు రమేష్,హేమరాజు,బిఆర్ఎస్ నాయకులు విజయ్ కుమార్ రెడ్డి,కృష్ణయ్య,శివశంకర్ రెడ్డి,బాల కుమార్,సత్యనారాయణ గౌడ్,యాదయ్య,శ్రీశైలం ,హరి మోహన్ రెడ్డి,ఉప సర్పంచ్ పద్మ అనిల్,సజ్జు భాష,తదితరులు ఉన్నారు.



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

## మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి

**-ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి**

**కొడంగల్,ఏప్రిల్ 21ప్రభాతవార్త**

అణగారిన వర్గాలతో పాటు మహిళలు ఆర్థికంగా ఎదుగేందుకు ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తున్నదని ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు.ప్రభుత్వం ఎస్సీ కార్పోరేషన్ ద్వారా మహిళలకు కుట్టు మిషన్‌ల పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం స్దానిక ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హజరైన ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి మహిళా లబ్ధిదారులకు కుట్టు మిషన్‌లు అందించారు.అనంతరం ఆయన మాట్లాడుతు మహిళల అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ మహిళల పేరుతోనే సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందన్నారు.ఎస్సీ కార్పోరేషన్ ద్వారా 60 మంది మహిళలకు 3 నెలల పాటు ఉచిత శిక్షణ అందించి వారికి ఉపాధిమార్గం చూపించడం జరిగిందన్నారు. కొడంగల్ నియోజకవర్గంలో మహిళలకు శాశ్విత ఉపాధి చూపించేందుకు మంత్రి కేటీఆర్‌తో కొడంగల్ టెక్స్‌టైల్స్ కంపెనీలు ఏర్పాటు చేయాలని కోరడం జరిగిందని తెలిపారు.జిల్లాలోనే మొట్టమొదట కొడంగల్ నియోజకవర్గంలో ఎస్సీ కార్పోరేషన్ ద్వారా కుట్టు మిషన్‌లు అందించినట్లు చెప్పారు.అనంతరం అంగన్‌వాడీ కేంద్రాలకు మజూరైన గ్యాస్ సిలెండర్‌లను ఎమ్మెల్యే అంగన్‌వాడీ కార్యకర్తలకు అందించారు.నియోజకవర్గంలో మొత్తం 234 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయని వాటికి గ్యాస్ సిలెండర్‌లు రావడం జరిగిందని సీడీపీఓ జయరాంనాయక్ తెలిపారు.నూతనంగా ఐసీడీఎస్ కార్యాలయం ఎమ్మెల్యే కృషితో కొనసాగుతుందని సీడీపీఓ తెలిపారు. ప్రస్తుత భవనం రూ.50లక్షలతో నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని అదనంగా మరో రూ.30లక్షలు అవసరం ఉందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.స్పందించిన ఎమ్మెల్యే నిధులు అందించేందుకు హామీ ఇచ్చారు.కార్యక్రమంలో ఎస్సీ కార్పోరేషన్ ఈడీ బాబుమోజస్,మున్సిపల్ వైస్‌చెర్మేన్ ఉషారాణి,మున్సిపల్ కౌన్సిలర్‌లు మధుసుదన్‌యాదవ్,వెంకట్‌రెడ్డి,రమేష్‌లతో పాటు అంగన్‌వాడీ టీచర్‌లు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.



మహిళలకు కుట్టు మిషన్ శిక్షణ ధృవపత్రాలను అందిస్తున్న ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి

## తాండూరులో హడలెత్తించిన దొంగలు

- పట్టపగలే రెండు ఇళ్లకు కన్నం
- నగదు, బంగారు ఆభరణాల అపహరణ !
- వివరాలు గొప్యంగా ఉంచిన పోలీసులు

**తాండూరు, ఏప్రిల్ 21, ప్రభాతవార్త :**

వికారాబాద్ జిల్లా తాండూరులో దొంగలు హడలెత్తించారు. గురువారం పట్టపగలే తాళం వేసిన రెండు ఇళ్లకు కన్నం వేశారు. రెండు వేరు వేరు చోట్ల దొంగలు ఇంటి తలుపులు పగలగొట్టి చోరీలకు పాల్పడ్డారు. నగదుతో పటు బంగారు, వెండి ఆభరణాలను అపహరించి పారిపోయారు. ఈ సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఇందుకు సబందించి బాధితులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. తాండూరు పట్టణంలోని సాయిపూర్ ప్రాంతంలో నివాసం ఉండే రమేష్ గురువారం ఉదయం పనిమీద బయటకు వెళ్లాడు. మధ్యాహ్నం రమేష్ భార్య ఇంటికి తాళం వేసి అమ్మమ్మ గారింటికి వెళ్లింది. సాయంత్రం తిరిగి ఇంటికి వచ్చి చూసే సరికి ఇంటి తాళం, తలుపులు పగలగొట్టి కనిపించాయి. వెంటనే ఇంట్లోకి వెళ్లి చూడగా ఇంట్లో వస్తువులు అనుమానాస్పదంగా కనిపించాయి. లోపల ఉన్న బీరువా కూడా తెరిచేఉంది. బీరువాలో ఉన్న 2తులాల వెండి, రూ. 14వేల నగదు కనిపించలేదు. వెంటనే పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడినట్లు గుర్తించారు. అయితే, అదేసమయంలో పట్టణంలోని మల్‌రెడ్డిపల్లి ప్రాంతంలోని పాత సాయిరుణ్ అసుపత్రి పక్కన ఉన్న ఓ ఇంట్లో కూడ దొంగలు చోరీకి పాల్పడినట్లు తెలిసింది. గుర్తు తెలియని దొంగలు ఇంట్లో ఉన్న బంగారు ఆభరణాలతో పాటు, నగదును ఎత్తికెళ్లినట్లు పుకార్లు వినిపించాయి. పోలీసులు కూడ సంఘటన స్థలానికి వెళ్లి విచారణ చేపట్టినట్లు తెలిసింది. అయితే, చోరీలకు సంబంధించి పోలీసులు మాత్రం వివరాలు గొప్యంగా ఉంచడం అనుమానాలకు తావిస్తుంది. ఏది ఏమైనా తాండూరులో పట్టపగలు దొంగలు విరుచుకుపడటంపై స్థానికులు పెదవివిరుస్తున్నారు. ఇటీవల తాండూరులో పోలీసులు శాంతిభద్రతలు, ట్రాఫిక్, పెట్రోలింగ్ అంశాలను గాలికి వదిలేశారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాత్రి, పగటి పూట పెట్రోలింగ్ తగ్గుముఖం పట్టిందని అంటున్నారు. గత కొంత కాలంగా పట్టణంలో వరుసగా ఏదో ఓ చోట దొంగతనాలు జరుగుతున్నాయని అంటున్నారు. నేరాలు, దొంగతనాల నియంత్రణకు నిఘా పెంచామని ఉన్నతాధికారులు పదేపదే ప్రకటనలు చేస్తున్నా వాస్తవానికి మాత్రం విరుద్దంగా కనిపిస్తున్నాయని పెదవివిరుస్తున్నారు. పగటిపూటే దొంగతనాలు జరుగడంచూస్తుంటే అర్ధరాత్రి దోపిడీలు, దొంగతనాలు జరిగితే పరిస్థితి ఏమిటని సర్వత్రా అందోళన వ్యక్తమవుతోంది.



సాయిపూర్‌లోని ఇంట్లో దొంగలు పగలగొట్టిన బీరువా

## త్వరలో ఆరోగ్య మహిళా పథకం ప్రారంభం

**-ప్రతి మంగళవారం ప్రత్యేకంగా 57పరీక్షలు**

**-డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ పుట్ల శ్రీనివాస్**

**-శామీర్‌పేట ఆరోగ్యకేంద్రంలో జిల్లా స్థాయి సమీక్షా సమావేశం**



శామీర్‌పేట ఆరోగ్యకేంద్రంలో జరిగిన వైద్యుల సమావేశంలో మాట్లాడుతున్న డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ పుట్ల శ్రీనివాస్,పాల్గొన్న వైద్యాధికారులు, వైద్యులు, తదితరులు

**శామీర్‌పేట,(మేడ్చల్ జిల్లా ప్రతినిధి), ఏప్రిల్ 21, ప్రభాతవార్త**

త్వరలోనే ఆరోగ్య మహిళా పథకం ప్రారంభం కానున్నందున పిహెచ్‌సి,యుపిహెచ్‌సి, బస్తీదావాఖానాల్లో ప్రతి మంగళవారం ప్రత్యేకంగ 57ఆరోగ్యపరీక్షలు నిర్వహించి మహిళలు ప్రధానంగ ఎదుర్కొనే అనేక రకాల సమస్యలకు వైద్యం అందించాలని వైద్యులను మేడ్చల్ జిల్లా డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ పుట్ల శ్రీనివాస్ ఆదేశించారు. శుక్రవారం శామీర్‌పేట ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో పలు అంశాలపై డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌ఓలతో, ప్రోగ్రామ్ ఆఫీసర్లతో, ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల వైద్యులతో, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులతో జిల్లా స్థాయిలో వారంత్మక సమీక్షా సమావేశంను ఆయన నిర్వహించారు. ఈ సందర్బంగా డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ పుట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ అన్ని రకాల ఆరోగ్య సేవలు ప్రజలకు అందించటానికి కృషి చేయాలన్నారు. మధుమేహం, రక్తపోటు, రక్తహీనత, ఇతర సాధారణ పరీక్షలు, ఓరల్, సర్వైకల్ , రొమ్ము కాన్సర్స్ స్క్రీనింగ్ థైరాయిడ్ పరీక్ష, సూక్ష్మ పోషకాల లోపాలను గుర్తించటం, అయోడిన్ సమస్య, ఫోలిక్ యాసిడ్, ఐరన్‌లోపంతో పాటు విటమిన్ బి12, విటమిన్ డి పరీక్షలు చేసి చికిత్స మందులు అందజేయటం మూత్రకోశ సంబంధిత ఇన్ఫెక్షన్స్, పెల్విక్ ఇన్‌ఫ్లమేటరీ వ్యాధుల పరీక్షలు మోనోఫాజ్ దశకు సంబంధించి పరీక్షలు చేసి అవసరమైన వారికి హార్మోన్ రీప్లేస్మెంట్ థెరఫీ చేయటంతో పాటు కౌన్సిలింగ్ నిర్వహించటం నెలసరి, సంతాన సమస్యలపై ప్రత్యేకంగ పరీక్షలు చేసి వైద్యంతో పాటు అవగాహన కల్పించటం అవసరమైన వారికి ఆల్ట్రాసౌండ్ పరీక్షలు చేయటం జరగాలన్నారు. అంటువ్యాధుల పరీక్షలు చేసి అవగాహన కల్పించటం, అవసరమైన వారికి వైద్యం అందించటం బరువు నియంత్రణ, యోగా వ్యాయామంపై అవగాహన కల్పించటం జరుగుతుందన్నారు. జిల్లాలోని మహిళలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆ తరువాత పలు అంశాలపై ఆయన వివరంగ చర్చించి సమీక్షించారు. ఈ నెల 25న ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని జరపాలని వైద్యాధికారులను ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో పలువురు డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌ఓలు, ప్రోగ్రామ్ ఆఫీసర్లు, పలువురు వైద్యులు, పాల్గొన్నారు.

## అత్యంత పవిత్రమైంది రంజాన్ పండుగ

**-జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 21, ప్రభాతవార్త**

రంజాన్ (ఈద్ ఉల్ ఫితర్ ) పండుగ అత్యంత పవిత్రమైందని మేడ్చల్ జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన పేర్కొంటూ పవిత్ర రంజాన్ మాసం ముగిసిన సందర్భంగ జిల్లాలోని ముస్లీం సోదరులకు రంజాన్ (ఈద్ ఉల్ ఫితర్) పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగ కలెక్టర్ అమోయ్‌కుమార్ మాట్లాడుతూ ముస్లీంలు అందరు రంజాన్ మాసాన్ని అత్యంత పవిత్రమైన మాసంగ పరిగణిస్తారని అన్నారు. శనివారం జరిగే రంజాన్ పండుగను సంతోషంగ జరుపుకోవాలని ఆకాంక్షను వ్యక్తం చేశారు. ప్రతి వ్యక్తి మానసిక పరివర్తన చెంది ప్రేమమూర్తిగా మార్పు చెందుతారని ఈ మాసంలో ఆధ్యాత్మిక ఆరాధనతో అనుబంధం మరింత బలపడుతుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. సర్వమానవాళి సమానత్వాన్ని చాటుతూ, దాతృత్వాన్ని అలవరిచే రంజాన్ పండుగ వేళ ఇస్లాంను గౌరవించే ప్రతి ఒక్కరి కుటుంబంలో ఆనందం వెల్లి విరియాలని కలెక్టర్ ఆకాంక్షను వ్యక్తం చేశారు.

## ముస్లింలకు రంజాన్ కానుకల పంపిణీ



ఘట్‌కేసర్‌లో రంజాన్ దుస్తులు అందజేస్తున్న మున్సిపల్‌చైర్‌పర్సన్ పావని జంగయ్యయాదవ్

**ఘట్‌కేసర్, ఏప్రిల్ 21, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్‌లో శుక్రవారం ముస్లింలకు మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ రంజాన్ సందర్భంగా దుస్తులు పంపిణీ చేశారు. 16వ వార్డులోని బాలాజీనగర్‌లో ఆమె ఇంటింటికి తిరిగి ముస్లింలను కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసి పండుగ కానుకలను అందజేసి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని మతాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కృషి చేస్తుందని హిందువులకు బతుకమ్మ చీరెలు, క్రైస్తవులకు కిస్‌మస్‌కు కానుకలు, రంజాన్‌కు తోఫాలు అందిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు సలీమ్, శషబేగం, కెస్కార్, హబీబ్, జహంగీర్, అస్లాం, ఫయిమ్, విజయ్, యశ్వంత్, శవనాజ్, సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆంగ్లభాషపై విద్యార్థులు భయాన్ని వీడాలి



విజేతలకు బహుమతులు అందిస్తున్న ప్రిన్సిపాల్

**కొడంగల్, ఏప్రిల్ 21ప్రభాతవార్త**

విద్యార్థులు ఆంగ్లభాషై భయాన్ని వీడాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రాజారాం అన్నారు. శుక్రవారం ఆంగ్లభాష దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆంగ్లభాష దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతు చాలా మంది విద్యార్థులకు ఆంగ్లభాష అంటే భయంగా ఉంటుందని ఆ భయాన్ని వీడాలని సూచించారు. ఉన్నత స్థాయి ఉద్యోగాలు సాధించాలంటే కొంతవరకు ఆంగ్లభాషపై పట్టు ఉండాలని అన్నారు. మన తెలుగు భాషను గౌరవిస్తునే ఆంగ్ల భాష సైతం నేర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అనంతరం ఆంగ్లభాషపై నిర్వహించిన ఉపన్యాస పోటీల్లో విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఆంగ్లభాష అధ్యాపకులు రాంబాబు, సోమ్లు, మోహన్, రమేష్, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఈద్గా అభివృద్ధికి లక్ష రూపాయల విరాళం



ఈద్గా అభివృద్ధికి ఒకలక్ష రూపాయలు విరాళం అందజేస్తున్న సర్పంచ్ గూడూరు లక్ష్మినరసింహారెడ్డి

**కడ్తాల్, ఏప్రిల్ 21 ప్రభాతవార్త :** రంజాన్ పండగ సందర్భంగా కడ్తాల్ మండల కేంద్రంలోని మజీద్ వద్ద శుక్రవారం ముస్లిం సోదరుల ఉపవాస దీక్షలు చివరి రోజున ఫ్రూట్స్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు పండ్లు తినిపించి పవిత్ర షబ్ ఎ ఖదర్ పర్వదినం సందర్భంగా సర్పంచ్ గూడూరు లక్ష్మి నరసింహారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. కడ్తాల్ ఈద్గా అభివృద్ధికి ఒక లక్ష రూపాయలు విరాళం ముస్లిం కమిటి సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ లాయక్ అలీ, జహంగీర్ అలీ, మసీద్ కమిటి అధ్యక్షుడు రవూఫ్, ఉపాధ్యక్షుడు జావిద్, ఆసిఫ్ అలీ, ఇర్షాద్, ఇమామ్ జాహిరుద్దిన్, నరెందర్‌రెడ్డి, వెంకటయ్య తదితరులు ఈ సందర్భంగా ముస్లిం కమిటి సభ్యులు సర్పంచ్ గూడూరు లక్ష్మినరసింహారెడ్డిని సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.

## వాజుఖానాకు నీటి సరఫరా సౌకర్యం కల్పించాలి



విలేకరులతో మాట్లాడుతున్న మాజీ ఉపసర్పంచ్

**కొడంగల్, ఏప్రిల్ 21ప్రభాతవార్త**

మున్సిపాలిటీ పరిధిలోని ఈద్గా మైదానం దగ్గర వాజుఖానాకు నీటి సౌకర్యం కల్పించాలని పట్టణ మాజీ ఉపసర్పంచ్ ఎస్.ఎం. గౌసన్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతు ఈద్గా దగ్గర వాజుఖానా ప్రారంభోత్సవంలో నిర్లక్ష్యం చేయడం సరైంది కాదన్నారు. ఈద్గా దగ్గర ఏర్పాటు చేసిన వాజుఖానాకు నీటి సరఫరా కోసం కనెక్షన్ ఇవ్వడంలో జాప్యం వహించడంతో ముస్లీం సోదరులకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని అన్నారు. ఈ విషయమై పలుమార్లు సంభందిత మైనార్టీ నాయకుల దృష్టికి తీసుకువెళ్ళినా పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా వాజుఖానాకు నీటి సరఫరా కోసం కనెక్షన్ ఏర్పాటుతో ప్రారంబోత్సవం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.



.రంజాన్ ఉపవాస దీక్షలు పురస్కరించుకుని ఆమనగల్లు పట్టణంలో కల్వకుర్తి నియోజకవర్గ టీడీపీ కోఆర్డినేటర్ అండేకర్ యాదిలాల్ ముస్లీం సోదరులకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఖురాన్ సంప్రదాయ ప్రకారం నమాజ్ ప్రార్థనలు చేసి దీక్షలు విరమించిన ముస్లీంసోదరులకు యాదిలాల్ ప్రత్యేక ఆహారాన్ని అందించి దీక్షలు విరమింపచేశారు. ఈసంధర్భంగా యాదిలాల్‌తోపాటు పలువురు టీడీపీ శ్రేణులను మసీదు కమిటీ సభ్యులు సన్మానించి సత్కరించారు.

# వెల్లువెత్తిన ఆత్మీయ సమ్మేళనం

- ఆత్మీయ సమ్మేళన సభకు భారీగా తరలివచ్చిన జనం
- ఆటపాటలతో దద్దరిల్లిన సభ మైదానం
- చావైన బ్రతుకైనా తాండూర్ ప్రజల కోసమే : ఎమ్మెల్యే




**బషీరాబాద్, ఏప్రిల్ 21, ప్రభాతవార్త:** బిజెపిని బొందపెట్టే సమయం ఆసన్నమైందని తాండూర్ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి అన్నారు. శుక్రవారం నాడు బషీరాబాద్ మండల పరిధిలోని కాశీంపూర్ గ్రామంలో నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే ప్రసంగిస్తూ సభకు విచ్చేసిన ప్రజలకు శిరస్సు వంచి ధన్యవాదాలు తెలిపారు. గత మూడు రోజులుగా బషీరాబాద్ మండలంలోని పలు గ్రామాలలో పల్లె పల్లెకు పైలెట్ కార్యక్రమాలు గురువారంతో ముగిసినట్లు ఆయన పేర్కొన్నారు .గత 40 సంవత్సరాల నుండి ఎవ్వరు చేయలేని విధంగా ప్రతి గ్రామానికి 50 లక్షల రూపాయలతో అభివృద్ధి ఫలాలను అందించామన్నారు. చాలావరకు సమస్యలున్న వాటన్నింటి తీర్చి సమస్యలు లేని గ్రామాలుగా ముందుకు సాగడమే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. బషీరాబాద్ మండలానికి ఏకంగా 3కోట్ల నిధులు మంజూరు చేశామన్నారు. దీనితో మండల కేంద్రంలో పలు అభివృద్ధి పనులు జరగనున్నాయన్నారు. గత పాలకుల చేతిలో తాండూర్ నియోజకవర్గం పాడుపడిందన్నారు. ప్రస్తుతం తాను వచ్చాక ఎలా అభివృద్ధిలో దూసుకుపోతుందో గమనించాలని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామిలన్నింటిని నిలబెట్టుకున్న అని సమావేశంలో పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గా ఉన్నప్పుడు మన తెలంగాణకు తీరని అన్యాయం జరిగింది. అప్పట్లో గ్రామాల పరిస్థితి అధ్వానంగా ఉండేదని ప్రజలకు గుర్తు చేశారు. తెలంగాణ సాధించుకున్నాక మన రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు.

**మహిళలకు కెసిఆర్ పెద్దపీట :–** మహిళలకు పెద్దపీట వేస్తు దేశంలో ఎక్కడలేని విధంగా కనివిని ఎరుగని రీతిలో కెసిఆర్ కిట్ నుండి తీసుకుంటే పౌష్టిక ఆహారం, నాణ్యమైన విద్య, గురుకులాలు, వసతి గృహాలు, విదేశాల్లో చదువుకు 20లక్షల రూపాయలు ప్రభుత్వమే ఇస్తుందన్నారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి పథకాలను అందిస్తున్న ఏకైక రాష్ట్రం మన తెలంగాణ అని అన్నారు.

**అన్నదాతలకు అండగా సిఎం కెసిఆర్ :–** రైతుల కోసం కృషిచేసి 24 గంటల ఉచిత కరెంటు, రైతుబంధు, రైతు భీమా, రుణమాఫీ, పంటకు గిట్టుబాటు ధర ఇలా ఎన్నో మేలైన పథకాలతో రైతులకు అదుకుంటున్న ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం అని అన్నారు. రైతులకు పెద్దపీట వేస్తూ రైతే రాజు అని భావించిన మన ముఖ్యమంత్రి కెసిఆర్ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా రైతు బంధు పథకాన్ని తీసుకువచ్చి అన్నదాతకు వెన్నుగ నిలబడ్డా ఏకైక ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వమే అన్నారు. మన పథకాలు చూసి ఓర్వలేక మనపై కుట్రలు చేస్తున్నారని రేపటి భవిష్యత్తును కాపాడుకోవడానికి బిజెపిని, కాంగ్రెస్ ను తరిమి తరిమి కొట్టాలని ప్రజలకు తెలిపారు. గత పాలకుల నిర్లక్ష్యం తోనే తాండూర్ అభివృద్ధికి నోచుకోలేదని పల్లె పల్లెకు పైలెట్ కార్యక్రమంలో ప్రతిపక్ష నాయకులు దొంగ చాటుగా వీడియోలు తీయించారని ప్రజాధరణ చూసిన ఓ వ్యక్తికి ఏంచెయ్యాలో అర్థం కాక రోజుకు ఒక ఇన్సులిన్ తీసుకునే వారు రోజుకు రెండు, మూడు ఇన్సులిన్లు తీసుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీశైల్ రెడ్డి, వికారాబాద్ గ్రంథాలయ చైర్మన్ రాజుగౌడ్, మండల అధ్యక్షులు రాము నాయక్, సీనియర్ నాయకులు విఠల్ రెడ్డి, గోపాల్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, వైస్ ఎంపిపి అన్నపూర్ణ, పిఏసిఎస్ డైరక్టర్లు నర్సిరెడ్డి, హన్మంత్ రెడ్డి, ఆశోక్ గౌతమ్ పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేద్దాం

- కాంగ్రెస్ పార్టీ ఫరూఖ్‌నగర్ మండల అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్‌రెడ్డి
- కమ్మదనం గ్రామంలో నూతన గ్రామ కమిటీ, బూత్ కమిటీల ఎన్నిక



నూతన కమిటీకి నియామక పత్రాన్ని అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

**షాద్‌నగర్, ఏప్రిల్ 21, (ప్రభాతవార్త) :** నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి మళ్లీ పూర్వ వైభవం తీసుకొద్దామని, ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పార్టీ బలోపేతానికి కృషిచేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఫరూక్‌నగర్ మండలం కమ్మదనం గ్రామంలో నూతనంగా గ్రామ కమిటీ, బూత్‌కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా చల్లా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ... నియోజకవర్గంలో ఫరూఖ్‌నగర్ మండలాన్ని ఆదర్శవంతమైన రాజకీయ మండలంగా తీర్చిదిద్దుదామని అన్నారు. ఎన్నికలు సమీపిస్తుండటంతో నియోజకవర్గంలో మళ్లీ పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాల్సిన అవసరం ఉందని, అందుకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సిద్ధం కావాలని ఆయన అన్నారు. అనంతరం నూతనంగా ఎన్నుకోబడ్డ గ్రామ కమిటీ, బూత్ కమిటీ సభ్యులను ఆయన అభినందించారు. నూతన గ్రామ అధ్యక్షునిగా అమర్నాత్‌రెడ్డి, ఉపాధ్యక్షునిగా శేఖర్, ప్రధాన కార్యదర్శిగా అబ్దుల్ల, సహాయ కార్యదర్శిగా మాధవగౌడ్, కోశాధికారిగా జోగమ్మ గూడెం నర్సింలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ దర్శన్, గ్రామ ఎంపీటీసీ బొమ్మ అరుణఅంజయ్య, గౌరవ అధ్యక్షుడు కారుకొండ చెన్నయ్య, దేవగిరి నవీన్‌కుమార్, తాండ్ర రవీందర్‌రెడ్డి, ఇప్పలపల్లి కిష్టయ్య, కొండేటి కిష్టయ్య, సత్యనారాయణగౌడ్, మాధవగౌడ్, మాధవరెడ్డి, యాదయ్య, లక్ష్మయ్య, కుమార్, బూత్ అధ్యక్షుడు పి.లక్ష్మయ్య, రెండో బూత్ అధ్యక్షుడు మెకానిక్ నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

## మొగిలిగిద్దలో టెంట్ హౌస్‌ను దగ్ధం చేసిన దుండగులు



దగ్ధమైన టెంట్‌హౌస్

**షాద్‌నగర్, ఏప్రిల్ 21, (ప్రభాతవార్త) :** ఫరూఖ్‌నగర్ మండలం మొగిలిగిద్ద గ్రామంలో జంజం టెంట్ హౌస్‌ను గురువారం మధ్యరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు నిప్పంటించినట్లు బాధిత యాజమాని తెలియజేశారు. మధ్య రాత్రి కొంత మంది గుర్తు తెలియని వ్యక్తులు ఈ దుశ్చర్యలకు పాల్పడినట్లు స్థానికులు సహితం వాపోతున్నారు. జంజం టెంట్ హౌస్‌కు నిప్పు పెట్టడంతో అందులో ఉన్న ఫర్నిచర్, సామాన్లు, అదేవిధంగా ఒక బైక్ పూర్తిగా మంటలకు ఆహుతైనట్లు యాజమాని నిజాముద్దీన్ బోరున విలపిస్తూ మీడియాకు వివరించారు. ఈ సంఘటన గురించి తెలుసుకున్న బీజేపీ పార్టీ నాయకుడు వెంకటేష్‌గుప్త, పలువురు స్థానిక నాయకులు సంఘటన స్థలానికి చేరుకొని బాధితున్ని పరామర్శించారు. అనంతరం ఈ సంఘటనపై పూర్తిగా విచారణ జరిపించి బాధితునికి తగిన న్యాయం చేయాలని వారు కోరారు.

### బిజెపి అధికారంలోకి రాగానే
## వివోల సమస్యలు పరిష్కరిస్తాం

**మెదక్ అర్బన్, ఏప్రిల్ 21 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమీపంలో వీవోఏల నిర వధిక సమ్మెకు భారతీయ జనతా పార్టీ మెదక్ జిల్లా అధ్య క్షులు గడ్డం శ్రీనివాస్ శుక్రవా రం సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా గడ్డం శ్రీనివాస్ మాట్లా డుతూ వీవోఏల పనితీరు గ్రామ స్థాయిలో ప్రతి విషయంలో చాలా గొప్ప గా ఉంటుందని, కానీ రాష్ట్ర ప్రభుత్వం వారికి ఇవ్వాల్సిన కనీస గుర్తింపు, గౌరవవేతనం ఇవ్వడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇకనైనా కళ్లుతెరిచి వారికి రావాల్సిన గుర్తింపు ఖచ్చితంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. దేశం లో ఏ ముఖ్యమంత్రి తీసుకోని వేతనాన్ని సిఎం కెసిఆర్ తీసుకుంటు న్నాడని, అదేవిధంగా ఎమ్మెల్యేలు, మంత్రులు అత్యధిక వేతనం పొందు తున్న ఈ రాష్ట్రంలో గ్రామ స్థాయిలో కష్టపడి పనిచేస్తున్న వీవోఏలకు గౌరవ వేతనం ఇవ్వడంతో ఈ ప్రభుత్వం విఫలమైందన్నారు. రాబోవు రోజుల్లో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రాగానే వీవోఏల సమస్యలను తప్పకుండా పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పని దినాలను 200 రోజులకు పెంచాలి

-దళిత బహుజన ఫ్రంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి దయాసాగర్

**మెదక్ మున్సిపాలిటీ, ఏప్రిల్ 21 ప్రభాతవార్త:** ఉపాధి హామీ కూలీలకు సంవత్సరానికి పనిదినాలు 100 రోజుల నుండి 200 రోజులకు పెంచా లని దళిత బహుజన ఫ్రంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి దయాసాగర్ తెలిపారు. ఉపాధి హామీ చట్ట పరిరక్షణకు ఢిల్లీలోని జంతర్ మంతర్‌లో వంద రోజుల ధర్నా జరుగుతుండగా, శుక్రవారం నాటికి 58వ రోజు పూర్తి చేసుకున్న సందర్భంగా ధర్నాలో డీబీఎఫన జాతీయ కార్యదర్శి పి. శంకర్, వారి బృందం పాల్గొన్నారు. ఈ సందర్భంగా దళిత బహుజన ఫ్రంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి దయాసాగర్ మాట్లాడుతూ కూలీ వలసల నివా రణకు అమల్లోకి వచ్చిన ఉపాధి హామీ పథకం పట్ల కేంద్ర ప్రభుత్వం అను సరిస్తున్న కూలీ వ్యతిరేక విధానాల వల్ల కూలీలు తిరిగి వలస వెళ్లాల్సిన పరిస్థితి దాపురించిందన్నారు. ఏడాదికి 100రోజుల పనిని కేవలం సగటున 40 రోజులు మాత్రమే కల్పిస్తున్నారని అన్నారు. కనీసవేతనం చెల్లించ కుండా శ్రమ దోపిడీకి గురిచేస్తున్నారన్నారు. ఎన్ఎంఎస్ఎస్ ఆధార్‌లింక్, నూతన బ్యాంక్ ఖాతాలు తీసుకోవాలనే ఆదేశాలతో కూలీలు అవస్థలు పడుతున్నారన్నారు. ఉపాధి హామీ హక్కుల పరిరక్షణకు ఐక్య ఉద్యమాలతో మోడీ ప్రభుత్వ మెడలు వంచుతామన్నారు.

## వీవోఏల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

-జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు కాట సుధ శ్రీనివాస్‌గౌడ్

**పటాన్‌చెరు, ఏప్రిల్ 21 ప్రభాతవార్త:** ఐకేపీ వీవోఏల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు కాట సుధ శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఐకేపీ వీవోఏలు చేపట్టిన నిరవధిక సమ్మెలో భాగంగా 5వ రోజు వీవోఏలతో కలిసి సమ్మెలో పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐకేపీ వీవోఏల కనీస వేతనం రూ.26 వేల అందజేస్తూ, ఉద్యోగభద్రత కల్పించాలన్నారు. ఆరోగ్య భీమా సౌకర్యం కల్పిస్తూ వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీ రవీందర్‌గౌడ్, మండల ప్రెసిడెంట్ వడ్డె కృష్ణ, సర్పంచి శ్రీకాంత్‌రెడ్డి, ఉపాధ్యక్షులు రాజుగౌడ్, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కేఎస్‌జీ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

## హరితహారంలో మొక్కలు నాటేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి : అదనపు కలెక్టర్ ప్రతిమసింగ్

**కొల్చారం, ఏప్రిల్ 21 ప్రభాతవార్త:** హరితహారంలో భాగంగా విరివిగా మొక్కలు నాటేందుకు ప్రణాళిలు సిద్ధం చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని కిష్టాపూర్ కెనాల్, ఘనపూర్ ప్రాజెక్ట్ ఏరియా బ్లాక్ ప్లాంటేషన్‌ను అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ పరిశీలించారు. అలాగే సంగాయిపేట గ్రామంలోని పెద్దచెరువు వద్ద హరితహారంలో భాగంగా మొక్కలు నాటేందుకు ఇరిగేషన్ ఏరియాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గణేష్‌రెడ్డి, ఏపీఎం మహిపాల్‌రెడ్డి, ఇరిగేషన్ ఏఈఈవిజయ్‌కుమార్, ఎంఎస్‌వో, పంచాయితీ కార్యదర్శులు ఉన్నారు.

## హుండీ ఆదాయం రూ. 4 లక్షల 48 వేలు

**శివ్వంపేట, ఏప్రిల్21 ప్రభాతవార్త:** మండల పరిధిలోని సికింద్లాపూర్ గ్రామ శివారులో వెలసిన స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నాలుగు నెలల హుండీ లెక్కింపును గురువారం మధ్యాహ్నం నిర్వహిం చడం జరిగింది. దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ వి.శివరాజ్, ఇన్ స్పెక్టర్ వి.రంగారావు, కార్యనిర్వాహణాధికారి ఉప్పల శశిధర్, ప్రధాన అర్చ కులు ధనుంజయశర్మ ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు నిర్వహించడం జరిగింది. వారితోపాటు సర్పంచి ఏనుగు సుధాకర్‌రెడ్డి, ఉప సర్పంచి రామారం నర్సింలు, ముఖ్య నాయకులు కొడకంచి శ్రీనివాస్‌గౌడ్, పుల్లగుర్ల అంజిరెడ్డి తదితరులు ఉన్నారు. హుండీ లెక్కింపులో భాగంగా దేవస్థానానికి గాను 4 లక్షల 48 వేల 420 రూపాయల ఆదాయం రావడం జరిగింది. ఆదాయాన్ని దేవస్థానం అకౌంట్‌లో బ్యాంక్‌లో జమ చేయడం జరిగిందని ఈవో శశిధర్ తెలిపారు. కార్యక్రమంలో దేవస్థానం జూనియర్ అసిస్టెంట్ నర్సింహారెడ్డి, అర్చకులు టి. దైవాధీనం, విద్యాకర్‌చారి ఉన్నారు.

### పర్యావరణాన్ని రక్షించడానికి సుస్థిర పద్ధతులు

శామీర్‌పేట ఏప్రిల్21, ప్రభాతవార్త : సానుకూల పర్యావరణ ప్రభావం ప్రాముఖ్యతను మన భూగోళాన్ని రక్షించడానికి సుస్థిర పద్ధతులు, సాంకేతికతల్లో పెట్టుబడి పెట్టాల్సిన ప్రాధాన్యన్ని ప్రపంచ భూదినోత్సవం గుర్తించింది. ఎవాపరేటివ్ ఎయిర్ కూలర్లలో గ్లోబల్ లీడర్ అయిన సింఫనీ లిమిటెడ్ తాజాగా బిఎల్‌డిసి టెక్నాలజీ ద్వారా నడిచే అత్యంత శక్తివంతమైన ఎయిర్ కూలర్ల శ్రేణిని ప్రపంచంలోనే మొదటిసారిగా ప్రారంభించింది. ఇతర కూలర్లతో పోలిస్తే ఇవి 60శాతం తక్కువ విద్యుత్తును వినియోగిస్తాయని వెల్లడించింది.

## దేశానికే ఆదర్శం 'కంటివెలుగు'

**శివ్వంపేట, ఏప్రిల్ 21 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటివెలుగు కార్యక్రమం దేశానికే ఆదర్శంగా నిలిచిందని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ వాకిటి సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. మం డల పరిధిలోని టిక్యా దేవమ్మగూడెం తండా గ్రామ పంచాయతీ పరిధిలో శుక్రవారం ఎంపీపీ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ, పీఏసీఎస్ చైర్మన్ వెంక ట్రామిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు రమణాగౌడ్, సర్పంచి టిక్యా నాయక్ తో కలిసి ఆమె కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు.

## చేవెళ్ల బహిరంగ సభకు కార్యకర్తలు తరలిరావాలి : శరత్‌కుమార్‌రెడ్డి



కార్యకర్తలతో కెఎస్ఆర్ చైర్మెన్ శరత్‌కుమార్‌రెడ్డి

**దోమ.ఏప్రిల్ 21 ప్రభాతవార్త :** ఈ నెల 23 న జరిగే చలో బిజెపి చలో చేవెళ్ళ పార్లమెంట్ బహిరంగ సమావేశానికి బిజెపి కార్యకర్తలు తరలి రావాలని పర్గి నియోజకవర్గం బిజెపి ఇంచార్జీ శరత్‌కుమార్‌రెడ్డి అన్నారు. చేవెళ్ళ కేంద్రములో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా బిజెపి విజయసంకల్ప సభలో పాల్గొనున్నట్లు తెలిపారు. ఈ విషయంపై మోత్కూర్ గ్రామంలో తమ నివాసంలో కార్యరక్తలతో శుక్రవారం నాడు సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోమ మండలంతో పాటు పర్గి నియోజక వర్గంలోని అన్ని గ్రామాల బిజెపి కార్యర్తలు బారి ఎత్తున హజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అజయ్‌కుమార్‌రెడ్డి, జిల్లా ఓబిసి అధ్యక్షులు మేకల యాదయ్య, మండల అధ్యక్షులు శేరిరాంరెడ్డి, ఎక్సికూటీవ్ మెంబర్ శీత్య బాల్‌రాజ్, ప్రధానకార్యదర్శి విజయ్‌కుమార్, బొంగు మల్లేష్, బిజెవై యం కార్యదర్శిమహేశ్, మీడియా కన్వీనర్ నితిన్‌సాగర్, నర్సిములు, బూత్ అధ్యక్షులు మల్లయ్య, గుర్రప్ప, తదతరులు పాల్గోన్నారు.

## మృతుల కుటుంబానికి ఆర్థిక సహాయం



ఆర్థిక సహాయం అందిస్తున్న మల్లేశం

**దోమ.ఏప్రిల్ 21 ప్రభాతవార్త :** మండల పరిధిలోని మోత్కూర్ గ్రామంలో బజార్ల బీమయ్య అనారోగ్యంతోమృతి చెందాడు. విషయం తెలుసుకున్న పర్గి ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి అందుబాటులో లేనందున దోమ వైస్‌యంపిపిగుర్మిట్‌కల్ మల్లేశం శుక్రవారం నాడు కుటుంబసభ్యులను పరమార్శించారు. అంత్య క్రియల కోసం 5000ఆర్థిక సహాయం అందజేశారు. ఈ విషయం తెలుసుకున్న కెఎస్ఆర్ ట్రస్టు వ్యవస్థాపకురాలు రాజేశ్వరమ్మమృతుని కుటుంబాన్ని పరమార్శించారు. తక్షణ సహాయంగా మృతుని కుటుంబ సభ్యులకు 10 వేల ఆర్థికసహాయం అందజేశారు. ఈ కార్యక్రమములో విజయ్‌కుమార్‌రెడ్డి. బుగ్గోజీ, సండి క్రిష్ణ, వెంకటయ్య, సారంగీ తదితరులు పాల్గోన్నారు.

## మోత్కూర్‌లో విద్యార్థుల విడ్కోలు సమావేశం

**దోమ.ఏప్రిల్ 21 ప్రభాతవార్త.** మండల పరిదిలోని మోత్కూర్ పాఠశాలలో శుక్రవారం నాడు విద్యార్థులకు విడుకోలుసమావేశం నిర్వహించారు. ఈ సందర్భముగ ముఖ్య అతిదిగా మండల విద్యాదికారి హరిశ్చందర్ హజరయ్యారు. ఈ సందర్భముగ విద్యాసంవత్సరం పూర్తి కావస్తున్నందున మూల్యాంకనము చేసి ప్రగతి రిపోర్టు అందజేయాలని తెలియజేశారు. విద్యార్థులు వేసవిలో చదువుకు దూరం కాకుండా ఉండాలని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రదానోపాద్యాయులు చక్రవర్తి, ఉపాధ్యాయులు పాండురంగాచారి, అశోక్, సతీష్, రవి పాల్గోన్నారు.

## గురుకులా 5వ తరగతి ఎంట్రెన్స్ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

-వికారాబాద్ గురుకుల డిగ్రీ కళశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ శర్మ

**మొయినాబాద్, ఏప్రీల్ 21, ప్రభాతవార్త :** తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో 2023, 24వ విద్యాసంవత్సరానికి 5వ తరగతి ఖాళీలను భర్తిచేయడానికి గాను ఏప్రీల్ 23, ఆదివారం నాడు జరటనున్న ఎంట్రెన్స్ పరక్షీ విటిజీ సెట్ 2023కు సంబంధించి, తమ పరీక్ష సెంటర్ టిఎస్‌డబ్ల్యూఆర్‌డిసి, వికారాబాద్‌లో ఉన్న సెంటర్‌లో ఏర్పాట్లు పూర్తిచేసినట్లు ప్రిన్సిపాల్ డా.కె. శ్రీనివాస్ శర్మ ఓ ప్రకటనలో తెలిపారు, తెలంగాణ వికారాబాద్, సాంఘీక సంక్షేమ గురుకుల డిగ్రీ కళశాల టిఎస్‌డబ్ల్యూఆర్‌డిసిడబ్లూ ప్రస్తుత అడ్రస్ మొయినాబాద్ మండలంలోని తోల్కట్ట గ్రామా రెవెన్యూలో ఎస్‌వి గ్రూప్ ఆఫ్ ఇన్స్‌ట్యూషన్స్, ఇంజనీరింగ్ కళశాలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చేవేళ్ల నుండి, మొయినాబాద్, మొయినాబాద్ నుండి చేవేళ్లకు వెళ్తున్న దారిలో తోల్కట్ట గేటు నుండి 3 కిలోమీటర్లు లోపలికి వెళ్లాలని అన్నారు, పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు, తల్లిదండ్రులు గమనించాలని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆర్‌సిఓ డా. శారదా మాట్లాడుతూ విద్యార్థులు హాల్‌టికెట్లను విధిగా వెంట తెచ్చుకోవాలని తమ హాల్‌టిక్కెట్‌లలో పేర్లు, తండ్రి పేరు ప్రత్యేక కేటగిరి పుట్టినతేది, కులం లాంటి వివరాలు, సరిచూసుకోవాలని, ఏమైనా పొరపాట్లు ప్రచురింపబడి ఉంటే, సవరిచడానికి వీలుగా అందుకు సంబందించిన సర్టిఫికెట్లు, కుల ధృవికరణ, బోనఫైడ్, ఆధార్ వంటి డాక్యుమెంట్లను వెంట తెచ్చుకోవాలని ఆర్‌సివో ఓ ప్రకటనలో తెలిపారు, ప్రవేశ పరీక్ష ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు ఉంటుందని, కాగ విద్యార్థులు ఒక గంట ముందు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని అన్నారు, ఆలస్యంగా వచ్చిన విద్యార్థులను అనుమతించబడరని, ఆర్‌సివో అన్నారు, కాగా ఓఎంఆర్ షీట్‌సమాధాన పత్రం లోని వృత్తాలను బ్లూ లేదా, బ్లాక్ బాల్ పాయింట్ పెన్నుతో మాత్రమే పూరించాలని, అంతకు మించి నింపుతే, అట్టి జవాబులకు మార్కులు ఇవ్వబడవని ఆర్‌సివవో తెలిపారు.

## చలివేంద్రం కేంద్రాన్ని ప్రారంభించిన మహేందర్‌రెడ్డి



చలివేంద్రం కేంద్రాన్ని మేడ్చల్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఇన్‌చార్జి సిహెచ్ మహేందర్‌రెడ్డి ప్రారంభించిన దృశ్యం, పాల్గొన్న ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు, అధ్యక్షులు వి.సుదర్శన్, నాయకులు వంగ నర్సింహ్మారెడ్డి, తదితరులు

**శామీర్‌పేట, ఏప్రిల్ 21, ప్రభాతవార్త**

వేసవి తాపం రోజురోజుకు పెరుగుతున్న ఎండలతో ప్రజల దహార్తిని తీర్చటానికి చలి వేంద్రం కేంద్రాన్ని బిఆర్ఎస్ నాయకులు వంగ నర్సింహ్మారెడ్డి ఏర్పాటు చేయటం అభినందనీయమని మేడ్చల్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఇన్‌చార్జి సిహెచ్ మహేందర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం శామీర్‌పేటలోని దర్గా ముందు గల జిమ్ వద్ద చలివేంద్రం కేంద్రాన్ని వంగ నర్సింహ్మారెడ్డి ఏర్పాటు చేయటంతో దాన్ని మహేందర్‌రెడ్డి విచ్చేసి ప్రారంభించారు. ప్రజల కోసం, పాదచారుల, వాహనదారుల కోసం చలివేంద్రం కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగ మేడ్చల్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఇన్‌చార్జి సిహెచ్ మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున ప్రజలకు సేవలు అందించాలన్న లక్ష్యంతో చలివేంద్రం కేంద్రం ఏర్పాటు చేయటం అభినందనీయమన్నారు. వేసవిలో ప్రజలకు సౌకర్యార్థం త్రాగునీరు అందించటం సేవాభావంగ మిగులుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో శామీర్‌పేట మండల ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు వి.సుదర్శన్, ఉపసర్పంచు ఎన్.రమేశ్, నాయకులు వంగ నర్సింహ్మారెడ్డి, ఎండి అఫ్జల్‌ఖాన్, మైసయ్య, సంజీవరెడ్డి, మహేందర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, రాజురెడ్డి, నవీన్, నర్సింహ్మారెడ్డి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని యాచకుడు మృతి

**ఘట్‌కేసర్, ఏప్రిల్ 21, ప్రభాతవార్త:** గుర్తుతెలియని యాచకుడు మృతిచెందిన సంఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిదిలో చోటుచేసుకుంది. ఘట్‌కేసర్ సీఐ అశోక్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం..గురువారం ఉదయం 8 గంటలకు 100 డయల్ ద్వారా గుర్తుతెలియని వ్యక్తి చనిపోయి పడి ఉన్నాడని సమాచారం రావడంతో ఘట్‌కేసర్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. పోచారం మున్సిపల్ అన్నోజీగూడ పెట్రోల్‌బంకు సమీపంలోని ఓచెట్టు కింద 50 సంవత్సరాలు కల్గిన ఓ గుర్తుతెలియని వ్యక్తిని అపస్మారక స్థితిలో చూసి 108కు సమాచారం ఇవ్వగా వారు చేరుకొని పరీక్షించి మృతిచెందాడని నిర్దారించారు. మృతుడు 5 అడుగుల ఎత్తు ఉంటాడని, తెలుపు, ఎరుపు గీతలు కల్గిన చొక్కా, నీలం రంగు నైట్ ప్యాంట్ ధరించి ఉన్నాడని తెలిపారు. స్థానికంగా విచారించగా బిక్షాటన చేసుకుంటూ రోడ్లపైనే ఉండేవాడని స్థానికుల ద్వారా తెలుస్తోందని ఈమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నామని సీఐ పేర్కొన్నారు.

## అన్ని వర్గాల ప్రజలను ఆదుకుంటున్న తెలంగాణ ప్రభుత్వం

-కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్



తలకొండపల్లిలో ముస్లింలకు రంజాన్ దుస్తులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

**తలకొండపల్లి ఏప్రిల్21,ప్రభాతవార్త :** రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలను తెలంగాణ ప్రభుత్వం ఆదుకుంటుందని కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. శుక్రవారం తలకొండపల్లి మండల కేంద్రంలో ముస్లిం సోదరులకు పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని వారికి దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం అన్ని మతాలు కులాల వారిని సమదృష్టితో చూస్తుందని అందరికీ సంక్షేమ పథకాలు అందిస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపిపి సిఎల్ శ్రీనివాస్ యాదవ్, సర్పంచ్‌లు రమేష్, స్వప్న భాస్కర్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు విజయ్ కుమార్ రెడ్డి, కృష్ణయ్య, శివశంకర్ రెడ్డి, బాల కుమార్, సత్యనారాయణ గౌడ్, యాదయ్య , శ్రీశైలం, హరిమోహన్ రెడ్డి, ఖాజా పాషా, అజీమ్, సజ్జు భాష, ఉన్నారు.

## గ్రామాల అభివృద్ధికి పెద్దపీట : శ్రీనివాస్ యాదవ్



రోడ్డు పనులు ప్రారంభిస్తున్న శ్రీనివాస్ యాదవ్

**తలకొండపల్లి ఏప్రిల్21,ప్రభాతవార్త :**

బిఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి పెద్దపీట వేస్తుందని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామపంచాయతీ పరిధిలోని చెన్నంపల్లి గ్రామంలో ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సహకారంతో ఆంజనేయ స్వామి గుడి నుండి రామసిపల్లి మైసమ్మ గుడి వరకు మట్టిరోడ్డు పనులను శ్రీనివాస్ యాదవ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు సిఎల్ శ్రీనివాస్ యాదవ్, కార్యదర్శి శరత్ కుమార్, నాయకులు జంగయ్య, లక్ష్మీనారాయణ గౌడ్, మల్లేష్, మస్క వెంకటయ్య, శంకరయ్య గౌడ్, శేఖర్, శ్రీశైలం, నర్సింహ, వెంకటయ్య గౌడ్, పరంధాములు, శేఖర్ రెడ్డి, రాములు, అంజయ్య యాదవ్, కృష్ణయ్య, సత్యం గౌడ్, ఆంజనేయులు, వెంకటేష్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

### వెల్జాల్‌లో అటల్ పెన్షన్ యోజన అవగాహన సదస్సు

మండల పరిధిలోని వెల్జాల్ గ్రామంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ప్రధానమంత్రి సురక్ష్య బీమా యోజన, ప్రధానమంత్రి జీవన జోతిబిమా యోజన, అటల్ పెన్షన్ యోజన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ హాజరై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ నర్సింగ్ నాయక్, కె. హరీష్ రెడ్డి, కార్యదర్శి శరత్ కుమార్, సిసి లక్ష్మయ్య, భాస్కర్, రాఘవేందర్, తదితరులు పాల్గొన్నారు.

### జూనియర్ టిపిఎల్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**తలకొండపల్లి ఏప్రిల్21,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల కేంద్రంలో జూనియర్ క్రికెట్ టిపిఎల్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి నాయకులు తుమ్మ నరసింహ విచ్చేసి క్రీడాకారులకు క్రీడా దుస్తులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లలిత జ్యోతయ్య, ఉప సర్పంచ్ పద్మ అనిల్, ఆర్గనైజర్లు , యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో జుమాతుల్ వి



ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌ను సన్మానించి జ్ఞాపికను అందజేసిన కడ్తాల్ ముస్లిం నాయకులు

**కడ్తాల్, ఏప్రిల్ 21 ప్రభాతవార్త :**

పవిత్ర రంజాన్ మాసం చివరి శుక్రవారం జుమాతుల్ వి పర్వదినాన్ని కడ్తాల్ మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని పలు గ్రామాల్లో ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. స్థానిక మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని అల్లాహ్‌ని ప్రార్థించారు. మండల కేంద్రంలోని సీద్ ఖుబా, మసీద్ అర్షద్‌లలో ఇమామ్‌లు జహిరుద్దిన్‌ల ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. జుమాతుల్ విదా సందర్భంగా ఆయా మసీద్ కమిటిల ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### ఈదుల్ ఫితర్ ప్రార్థనలకు ఆహ్వానం ...

మండల కేంద్రంలో నేడు నిర్వహించే ఈదుల్ ఫితర్ ప్రార్థనలకు ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌ను కడ్తాల్ మండల కేంద్రానికి చెందిన ముస్లిం సోదరులు ఆహ్వానించారు. శుక్రవారం హైదరాబాద్‌లో ఎమ్మెల్యే నివాసంలో ఎమ్మెల్యేను కలిసి రంజాన్ ప్రార్థనలకు రావాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌ను ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందించారు. కార్యక్రమంలో సింగిల్ విండో ఛైర్మన్ గంప వెంకటేష్‌గుప్త, రావిచెడ్ ఎంపిటిసి గోపాల్, మసీద్ కమిటి అధ్యక్షులు అబ్దుల్ రవూఫ్, అహ్మద్ జాని, మార్కెట్ డైరెక్టర్ లాయక్ అలీ, జహంగీర్ అలీ, ఇర్షాద్, ఖలీద్, మోహిన్, అమర్, ఇద్రిస్ పాల్గొన్నారు.

### విఓఎల సమ్మెకు జడ్పిటిసి ,ఎంపిపి సంఘిభావం

**తలకొండపల్లి ఏప్రిల్21,ప్రభాతవార్త :**

సమస్యల పరిష్కరం కోసం విఓఎలు చేపట్టిన సమ్మె 5వ రోజుకు చేరుకుంది. శుక్రవారం తలకొండపల్లి మండల కేంద్రంలో విఓఎలు చేస్తున్న నిరవధిక సమ్మెకు జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ ఎంపిపి తిరుమణి నిర్మల శ్రీశైలం హాజరై సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.....విఓఎల సమస్యలనే వెంటనే పరష్కరించాలని వారి డిమాండ్‌లను ప్రభుత్వం నేరవేర్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో విఓఎల సంఘం అధ్యక్షుడు బాలకృష్ణయ్య, కార్యదర్శి నరసింహ, కల్పన శశికళ కృష్ణా రెడ్డి, వనజ జోష్ణ, భాగ్యలక్ష్మి, లక్ష్మీ, విఓఎల సంఘం సభ్యులు పాల్గొన్నారు.



విఓఎల సమ్మెకు సంఘీభావం తెలుపుతున్న జడ్పిటిసి ఉప్పల వెంకటేష్, ఎంపిపి తిరుమణి నిర్మల శ్రీశైలం గౌడ్

# పట్టువీడని విక్రమార్కుడు రామయ్య

**-పోలీస్ స్టేషన్ నిర్మాణంలో తమదైన ముద్ర**
**-సేవలను అభినందించిన జడ్పివైస్ చైర్మన్**

**నందిగామ ఏప్రిల్21,ప్రభాతవార్త :**

కృషి, పట్టుదల ,సాధించాలనే తపన, ధృడ సంకల్పం ఉంటే అన్ని సాధ్యమే అని సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రామయ్య నిరూపించారని జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్ ,సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డిలు అన్నారు. శుక్రవారం నందిగామలో నూతన పోలీస్ స్టేషన్ నిర్మాణంలో ముఖ్యభూమిక పోషించిన సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రామయ్యను అభినందిస్తూ ఆయన సేవలను కొనియాడారు. కొత్తగా ఏర్పడిన నందిగామ మండల కేంద్రంలో పాత గ్రామపంచాయతీ భవనంలో ఇరుకు గదులతో సరైన వెలుతురు, గాలిలేక అరకొర వసతులతో ఇబ్బందులు పడుతున్న పోలీసు సిబ్బంది కష్టాలు చూడలేక ఎన్నోమార్లు ఆలోచిస్తూ పోలీస్ స్టేషన్‌కు కొత్త భవనం నిర్మిద్దామని పరితపించేవారన్నారు. ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్‌తో సంప్రదింపుల అనంతరం నాట్కోట్రస్ట్ సహకారంతో పగలు రాత్రి కష్టపడి పోలీస్ స్టేషన్ నిర్మించడంలో సఫలీకృతులైయ్యారని అన్నారు. పోలీస్ నిరంతర విద్యార్థిగా ఉండాలని, నిన్నటి కంటే నేడు మెరుగ్గా ఉత్తేజంగా, ఉల్లాసంగా కనిపించే రామయ్య తోటి పోలీస్ సిబ్బందికి మార్గదర్శకులని కొనియాడారు. ప్రజాసేవలో ఫ్రెండ్లీ పోలీసులు..లా అండ్ అర్డర్‌తో రాజీపడని విధంగా తనకు తానే నిరూపించుకున్నారు. చెడు వ్యసనాలకు బానిసలైన యువకులపై ప్రత్యేక చొరవ తీసుకొని డ్రంక్ అండ్ డ్రైవ్ ,హెల్మెంట్ వాడకం, ట్రాఫిక్ రోడ్డు నిబంధనలపై సలహ సూచనలిచ్చి, రోడ్డు ప్రమాదాలను అరికట్టి యువతకు కొత్త బంగారు లోకాన్ని చూపిస్తున్న ఘనత రామయ్యకు దక్కిందనడంలో అతియోక్తి లేదేమో అన్నారు. కష్టపడే మనస్తత్వమున్న ఆయన పోలీస్ స్టేషన్ నిర్మాణం తన స్వంత ఇంటి పనిలా భావించి పట్టువీడని విక్రమార్కుడిలా పూర్తి చేసి పై పోలీస్ ఉన్నతాధికారుల మెప్పు పొందారని, కార్యాలయపాలనలో ఉన్నతాధికారుల అదుపు ఆజ్ఞలో పని చేస్తున్న రామయ్య సేవలు అభినందనీయమన్నారు.



నందిగామలో కొత్త పోలీస్ స్టేషన్ ప్రారంభోత్సవంలో జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్, సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డిలతో సర్కిల్ ఇన్స్‌పెక్టర్

# ఇందిరాక్రాంతి పథకం విఓఎ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

**-పిసిసి కార్యవర్గ సభ్యులు అయిల్ల శ్రీనివాస్‌గౌడ్**



సమ్మెలో మాట్లాడుతున్న పిసిసి సభ్యులు అయిల్ల శ్రీనివాస్‌గౌడ్

**కడ్తాల్, ఏప్రిల్ 21 ప్రభాతవార్త :**

కడ్తాల్ మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో తమ సమస్యలను పరిష్కరించాలని ఇందిరాక్రాంతి పథకం విఓఎ గ్రామ సంస్థ సహాయకుల ఉద్యోగులు చేపడుతున్న నిరవధిక సమ్మెకు మద్దతుగా కాంగ్రెస్ పార్టీ నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా పిసిసి కార్యవర్గ సభ్యులు అయిల్ల శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షులు బిచ్యనాయక్‌లు మాట్లాడుతూ విఓఎలు సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి, ఉద్యోగ భద్రత కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే కనీస వేతనాలు 26 వేల రూపాయలతో పాటు పది లక్షల రూపాయల సాధారణ భీమా, ఆరోగ్య భీమా సౌకర్యాలను కల్పించాలని డిమాండ్లకు మద్దతు తెలిపారు. అలాగే ప్రతిఒక్కరికి ఐడి కార్డులు ఇవ్వాలని, అర్హులైన వారికి సిసిలుగా పదోన్నతులు కల్పించాలని కోరారు. అదేవిధంగా మహిళా విఓఎలకు ప్రసూతి సెలవులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరారు. లేని ఎడల విఓఎల సమస్యల పరిష్కారం అయ్యేంత వరకు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతుతో ఉద్యమిస్తోందని హెచ్చరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి బిఖ్య నాయక్, కో ఆప్షన్ సభ్యులు జంగిర్‌బాబా, టౌన్ వర్కింగ్ అధ్యక్షులు రాంచందర్ నాయక్, ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షులు శబ్బుద్దిన్, నాయకులు గురిగళ్ల లక్ష్మయ్య, క్యామ రాజేష్, విఓఎల సంఘం అధ్యక్షుడు రాములు, కార్యదర్శి వనిత, కోశాధికారి జ్యోతి, సభ్యులు లావణ్య, శోభ, వినోద్, రమేష్, కవిత, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# పాత పద్దతిలో గ్రూప్‌ల వారీగా పనులు కల్పించాలి: అంజయ్య



కూలీలతో మాట్లాడుతున్న వ్యకాస జిల్లా అధ్యక్షుడు అంజయ్య

**యాచారం, ఏప్రిల్ 21 ప్రభాతవార్త**

మండల పరిధిలోని తమ్మలోనిగూడ గ్రామంలో నిర్వహిస్తున్న ఉపాధి పనులను తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పి. అంజయ్య సందర్శించారు. ఈ సందర్భ ంగా కూలీలతో మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని తీసివేయడమే లక్ష్యంగా తీవ్ర ప్రయత్నాలు చేస్తుందన్నారు. పొమ్మన లేక పొగబెట్టినట్లు ఉపాధి హామీ పథకంలో మార్పులు చేస్తుందన్నారు. ఫోటో తీసే విధానం కూలీలకు నష్టం కలిగిస్తుందని, వేల జీతాలు తీసుకునే వారికి లేని విధానం కూలీలకు ఎందుకు అని ఆయన ప్రశ్నించారు. గతంలో ఎండా కాలంలో పని చేసిన దానికి రూ. 20-30 వరకు కరువు భత్యం ప్రస్తుతం తీసివేయడంతో కూలీలకు నష్టం జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత ్వం ఉపాధి హామీ పథకానికి బడ్జెట్‌లో నిధులు కుదించి కూలీలకు ఉపాధి హామీ పనులను దూరం చేస్తుందని విమర్శించారు. కొలతలతో సంబంధం లేకుండా పని చేసిన కూలీలకు డబ్బులు చెల్లించాలని, గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్ లేకపోవడంతో కూలీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. తక్షణమే ఫీల్డ్ అసిస్టెంట్‌ను నియమించాలని, కూలీలకు పే స్లిప్‌లు అందజేయాలన్నారు. ఉపాధి కూలీలకు ఉపాధి పనుల వద్ద మౌళిక సదుపాయాలు కల్పించడంతో పాటు మెడికల్ కిట్‌లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు. కేంద్ర ప్రభుత్వం చేసిన మార్పులను రద్దు చేసి పాత పద్దతిలో పనులు కల్పించాలని, ఎండలు తీవ్రంగా ఉన్నందున తెలికపాటి పనులు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల సహాయ కార్యదర్శి జంగయ్య, కూలీలు పాల్గొన్నారు.

### మైనార్టీల సంక్షేమాన్ని విస్మరించిన బిఆర్ఎస్ ప్రభుత్వం: మహ్మద్ గౌస్

**యాచారం, ఏప్రిల్ 21 ప్రభాతవార్త**

బిఆర్ఎస్ ప్రభుత్వం మైనార్టీల సంక్షేమాన్ని విస్మరించిందని మైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శి మహ్మద్ గౌస్ విమర్శించారు. ఎనిమిదేళ్ల బిఆర్ఎస్ పాలనలో మైనార్టీలకు ఒరిగిందేమీ లేదన్నారు. 12 శాతం రిజర్వేషన్ కల్పిస్తామన్న ముఖ్యమంత్రి కెసిఆర్ ఆ మాటలను తుంగలో తొక్కాడన్నారు. యాచారంలో ఉన్న 11 మసీదులు ఎలాంటి అభివృద్దికి నోచుకోకుండా పోయాయన్నారు. ఇఫ్తార్ విందులతో, తోఫాలతో ముస్లింల సమస్యలు తొలగిపోవన్నారు. మండలంలో ముస్లింల సమస్యలు పరిష్కారం కానందున ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందును బహిష్కరిస్తున్నట్లు ఆయన శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

### రెండవ విడత గొర్రెల పంపిణీపై సన్నాహక సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న వైస్ ఎంపిపి కొడవకంటి శ్రీనివాస్‌రెడ్డి

**యాచారం, ఏప్రిల్ 21 ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రెండవ విడత గొర్రెలు, మేకల పంపిణీ కార్యక్రమం త్వరలో ప్రారంభం కానున్న నేపథ్యంలో శుక్రవారం మండల పరిధిలోని గడ్డమల్లయ్యగూడ గ్రామంలో గొర్రెలు, మేకల పంపిణీ లబ్దిదారుల అవగాహన సమావేశాన్ని నిర్వహించినట్లు మండల పశు వైద్యాధికారి రేఖ తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న వైస్ ఎంపిపి కొడవకంటి శ్రీనివాస్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ అచ్చన జంగయ్య, గొర్రెలు, మేకల పంపిణీ సంఘం అధ్యక్షులు చలమంద, డాక్టర్ రేఖల ఆధ్వర్యంలో లబ్దిదారులతో సమావేశం ఏర్పాటు చేశారు. మొదటి విడతలో గొర్రెలు, మేకలు పొందని వారు, తీసుకున్న గొర్రెల్లో మృతి చెందిన వారి నామినీ వివరాలను, తదుపరి లబ్దిదారులు ఎంపిక వివరాలు సమావేశంలో తెలియజేశారు. ప్రభుత్వం అందజేసే సంక్షేమ పథకాలను అర్హులంతా సద్వినియోగం చేసుకోవాలన్నారు.

### ఐఎన్‌టియుసి మండల అధ్యక్షుడిగా గోదాసు నర్సింహా



నియామక పత్రాలను అందజేస్తున్న దృశ్యం

**యాచారం, ఏప్రిల్ 21 ప్రభాతవార్త**

మండల ఐఎన్‌టియుసి అధ్యక్షుడిగా మండల పరిధిలోని మేడిపల్లి నక్కర్త గ్రామానికి చెందిన గోదాసు నర్సింహను నియమిస్తూ శుక్రవారం ఐఎన్‌టియుసి జిల్లా ప్రెసిడెంట్‌గా కల్లు కొ ండల్‌రెడ్డిలను నియమిస్తూ ఆ సంఘం జిల్లా కన్వీనర్ సామ భాస్కర్‌రెడ్డి, ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మల్‌రెడ్డి రంగారెడ్డి ఆధ్వర్యంలో నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్ర మంలో మంఖాల దాసు, డిసిసి ప్రధాన కార్యదర్శి ముచ్చర్ల సంపత్, ఎల్. వెంకట్‌రెడ్డి, జిల్లా సేవాదళ్ ప్రెసిడెంట్ కందుకూరి బాలరాజు, అధ్యక్షులు జమ్ము గుండాలు, ఉపాధ్యక్షులు బండరాజు, బిసి సెల్ అధ్యక్షులు నల్లోల్ల జగన్, కందు కూరి యాదయ్య పాల్గొన్నారు.

### గ్రామాల్లో విద్యుత్ సమస్యలను పరిష్కరించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ కోట్ల ప్రశాంతిమహేందర్‌రెడ్డి

**షాబాద్, ఏప్రిల్ 21, ప్రభాతవార్త :**

గ్రామాల్లో ఉన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని ఎంపీపీ కోట్ల ప్రశాంతి మహేందర్‌రెడ్డి అన్నారు. ముద్దెంగూడ, సోలిపేట్ గ్రామాల్లో విద్యుత్ సమస్యలు తలెత్తుతున్నాయని సర్పంచులు జయమ్మ, రమ్యకృష్ణలు సభ దృష్టికి తీసుకువచ్చాడు. అదేవిధంగా రైతులకు ఇచ్చే ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద ఆన్, ఆఫ్ స్విచులు లేవని కొమరబండ సర్పంచ్ చంద్రశేఖర్ సభ దృష్టికి తీసుకువచ్చారు. త్వరలోనే విద్యుత్ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి త్వరలోనే సమస్యలు పరిష్కారిస్తామని ఎంపీపీ తెలిపారు. శుక్రవారం షాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కోట్ల ప్రశాంతిమహేందర్‌రెడ్డి అధ్యక్షతన పీఏసీఎస్ చైర్మెన్ చల్లా శేఖర్‌రెడ్డి, తహసీల్దార్ సైదులుగౌడ్, ఎంపీడీవో అనురాధలతో కలిసి సభను నిర్వహించారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ... విద్యుత్ సమస్యలను త్వరలోనే పరిష్కారిస్తామన్నారు. అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కారమయ్యేలా చూడాలన్నారు. అధికారులు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ తమ విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించకుండా ఉండాలన్నారు. పారిశుద్ద్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని గ్రామపంచాయతీలకు సూచించారు. ఈకార్యక్రమంలో ఏవో వెంకటేశం, ఎంఈవో శంకర్‌రాథోడ్, ఎంపీవో హన్మంత్‌రెడ్డి, వైద్యులు వరలక్ష్మి, శ్రీనివాస్, చంద్రశేఖర్‌రెడ్డి, స్రవంతి, ఏఈలు దివ్య, నరేందర్, శారధ, సురేష్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రమాదేవి, ఎంపీవో నర్సింలు, వార్డెన్ స్వప్న, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీరాజ్ కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

### శంకర్‌పల్లి మున్సిపల్ సాధారణ సమావేశం

**శంకర్‌పల్లి, ఏప్రిల్ 21, ప్రభాతవార్త :**

శంకర్‌పల్లి మున్సిపల్ సాధారణ సమావేశం శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మిప్రవీణ్‌కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈసమావేశంలో 2023-24 ఆర్థిక సంవత్సరంలో చేపట్టే వివిధ అభివృద్ది పనులు, పురపాలక సంఘ విభాగం, పారిశుద్ధ్య విభాగం, ఇంజనీరింగ్ విభాగం, సిబ్బంది వేతనాలకు సంబంధించి 284-92లక్షలు, లీగల్ చార్జెస్, ఇంటర్నెట్ టెలిఫోన్ బిల్స్, టెండర్ నోటీస్, పత్రిక ప్రకటనలు మొదలగు వాటికి 14.12లక్షలు, మున్సిపల్ వాహనముల ఇంధనములు నిర్వహణకై 18లక్షలు, వీధి దీపములు, మంచినీటీ పంపింగ్ చార్జీలకు 75లక్షలు, ఇంజనీరింగ్ విభాగం వార్డుల వారిగా వివిధ అభివృద్ధి పనులు చేపట్టుటకై 424.67లక్షలు నియామకం చేస్తూ మొత్తం 816.71లక్షలకు కౌన్సిల్ ఏకగ్రీవంగా తీర్మానం చేసి ఆమోదించింది. ఈకార్యక్రమంలో వైస్ చైర్మెన్ వెంకట్‌రాంరెడ్డి, కమిషనర్ జ్ఞానేశ్వర్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్

## బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలి




సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఓ మహేష్‌బాబు

**జిల్లెడు చౌదరిగూడ, ఏప్రిల్ 21,(ప్రభాతవార్త):**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సురక్ష, జనశ్రీ భీమా పథకాలను అర్హులైన వారందరు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఓ మహేష్‌బాబు సూచించారు. శుక్రవారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఎల్కగూడ, చేగిరెడ్డి ఘనాపూర్, వీరన్నపేట గ్రామాల్లో భీమా పథకాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు జనశ్రీ భీమా పథకం ద్వార సంవత్సరానికి రూ.436 చెల్లించాల్సి ఉంటుందని అన్నారు. ఈ భీమా పథకం సాదరణ, ప్రమాద మరణాలు జరిగితే రెండు లక్షల ఇన్సురెన్సు వస్తుందని తెలిపారు. అలాగె సురక్ష బీమా పథకం ద్వార సంవత్సరాని రూ. 20 చెల్లిస్తే ప్రమాద మరణానికి రెండు లక్షల ఇన్సురెన్సు వస్తుందని ఆయన తెలిపారు. జనశ్రీ భీమా పథకంకు 18సంవత్సరాల నుంచి 50సంవత్సరాల వారు అర్హులని, సురక్ష భీమా పథకానికి 18సంవత్సరాల నుంచి 70సంవత్సరాల వారు అర్హులని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని అర్హులైన వారందరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం రామస్వామి, ఏపిజివిబి బ్యాంకు మెనేజరు సుధీర్, సిసిలు రమేష్, దేవయ్య పాల్గొన్నారు.

## 23 న గురుకులాల 5వ తరగతి ప్రవేశ పరీక్ష

**-పరీక్ష కేంద్రానికి గంట ముందురావాలి : ప్రిన్సిపాల్ రమాదేవి**

**మొయినాబాద్, ఏప్రిల్ 21, ప్రభాతవార్త :** ఏప్రిల్ 23 ఆదివారం నాడు తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 5వ తరగతి ప్రవేశ పరీక్ష ఆదివారం ఉదయం 11గంటలకు రాష్ట్ర వ్యాప్తంగా వీటిజి సెట్ 2023'24 నిర్వహిస్తున్నారని, చేవెళ్ల గురుకుల స్వేచ్ఛా బాలికల పాఠశాల యందు పరీక్ష కేంద్రంగా ఏర్పాటుచేసినట్లు, ప్రవేశపరీక్షకు ఏర్పాట్లు పూర్తయినట్లు ప్రిన్సిపాల్ రమాదేవి ఓ ప్రకటనలో తెలిపారు. శుక్రవారం వారు వార్తపత్రికతో మాట్లాడుతూ చేవెళ్ల గురుకుల పాఠశాలలో పరీక్ష కేంద్రంనాకి కేటాయించిన అభ్యర్దులు అడ్రస్ కోసం ఎలాంటి సందేహాలు పడవద్దని, చేవెళ్ల గురుకుల బాలికల పాఠశాల మొయినాబాద్ మండలంలోని తోల్కట్ట సమీపాన ఉన్న ఎస్‌వీ ఇంజనీరింగ్ కళశాలలో కొనసాగుతున్న తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల చేవెళ్ల పరీక్ష కేంద్రానికి హీజరు కావాలన్నారు, ఈ నెల 23వ తేది ఉదయం 22 గంటల నుండి 1 గంటల వరకు 5వ తరగతి హర్హత పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు, పరీక్ష కేంద్రానికి ఒక గంట ముందే చేరుకోవాలని తెలియజేసారు, విద్యార్థులు పరీక్ష కేంద్రానికి వచ్చే టప్పుడు హాట్ టికెట్ ఆధార్ కార్డు , జిరాక్స్, ఎక్జామ్ ప్యాడ్, వాటర్ బాటిల్, తీసుకొని రావాలని సూచించారు, జవాబు పత్రంలో జవాబులు బబుల్ చేయడానికి బ్లూ, లేదా, బ్లాక్ పెన్ను తో మాత్రమే పూరించాలని తెలిపారు. పరీక్ష కేంద్రం అడ్రస్ కోసం ఎవరికైనా సందేహాలుంటే వెంటనే, సమాచారం కోసం 7995010635 నెంబర్‌కు ఫోన్ చేయాలని తెలిపారు. హైదరాబాద్ నుండి చేవెళ్ల వెళ్తున్న దారిలో తోల్కట్ట గ్రామ గేట్ వద్ద నుండి లోపలికి రావాలని తెలిపారు.

### బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు



పార్టీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే

**జిల్లెడు చౌదరిగూడ, ఏప్రిల్ 21,(ప్రభాతవార్త):**

జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ముష్టిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్శితులై పార్టిలో చేరుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సయ్యద్ హాఫీజ్, కృష్ణ, రాజు. సోమయ్య, యాదయ్య, నర్సింహులు, గణేష్ తదితరులు ఉన్నారు.

### కుంగ్ ఫూ విద్యార్థికి దుస్తుల పంపిణీ



విద్యార్థినికి దుస్తులు పంపిణీ చేస్తున్న నర్సింహులు

**జిల్లెడు చౌదరిగూడ, ఏప్రిల్ 21,(ప్రభాతవార్త):**

జిల్లెడు చౌదరిగూడ మండలంలోని రావిర్యాల గ్రామానికి చెందిన కుంగ్ ఫూ విద్యార్థి కావలి సంధ్యకు ఆదే గ్రామానికి చెందిన నీల నర్సింహులు దుస్తులు పంపిణీ చేసినట్లు మాస్టర్ రాజు తెలిఎపారు. కుంగ్ ఫూ దుస్తులు పంపిణీ చేసిన నర్సింహులు ఆయన అభినందించారు. విద్యార్థుల అభ్యున్నతి కోసం గ్రామస్తులు తమ వంతు సహకారం అందిస్తున్నట్లు ఆయన పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, కృష్ణయ్య, మాస్టర్ రమేష్, భాస్కర్, గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

### రొటర్‌డ్యామ్‌లో ఘనంగా గ్రాడ్యుయేషన్‌డే

**ఘట్‌కేసర్, ఏప్రిల్ 21, ప్రభతవార్త:**

విద్యార్థుల్లోని మేధాశక్తిని వెలికితీయడంలో టీచర్లు సహకారం ఉంటుందని రొటర్‌డ్యామ్ స్కూల్ ప్రిన్సిపల్ రూపారెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడలోని రొటర్‌డ్యామ్ అంతర్జాతీయ పాఠశాలలో శుక్రవారం గ్రాడ్యుయేషన్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రాథమిక విద్య పూర్తి చేసుకొని 6వ తరగతికి వెళ్తున్న విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ఆటపాటలతో అందరిని అలరించారు. పిల్లలపై సామాజిక మాధ్యమాల ప్రభావం వాటి వల్ల కల్గే నష్టంపై నిర్వహించిన ప్రదర్శన ఆకట్టుకున్నది. విద్యార్థులు చేసిన సైన్స్ ప్రయోగాలు, జ్ఞాపకశక్తిని పెంచే మ్యాథ్స్ యాక్టివిటీస్ విద్యార్థులలోని సృజనాత్మకతను తెలియజేశాయి. పెన్నుపేపర్ అవసరం లేకుండా చేసే మ్యాథ్స్ టేబుల్స్‌ను విద్యార్థులు చేసి చూపించి పలువురి ప్రశంసలు అందుకున్నారు. ఈసందర్భంగా ప్రిన్సిపల్ రూపారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఎంతో ఉత్సాహంతో అన్ని కార్యక్రమాలలో పాల్గొటారని తెలిపారు. టీచర్లను ఉత్సుకతతో సందేహాలు అడిగి తెలుసుకుంటారని, భవిష్యత్తు ఇంజనీర్స్, శాస్త్రవేత్తలు విద్యార్థుల్లో కనిపించారని ఆమె అభినందించారు. అనంతరం గ్రాడ్యుయేషన్ పట్టాలను ఆమె అందజేయగా విద్యార్థులు ఉత్సాహంగా ఎగురుతూ ఆనందాన్ని పంచుకున్నారు.



చౌదరిగూడ రొటర్‌డ్యామ్ స్కూల్‌లో పట్టాలు అందుకున్న విద్యార్థుల ఆనందహేళ

## తట్టెపల్లిని మండల కేంద్రంగా ప్రకటించి ప్రజల ఆకాంక్షను నెరవేర్చాలి : మాజీ డైరెక్టర్ ప్రభుకుమార్




రిలే నిరాహర దీక్షలో పాల్గొన్న మండల సాధన సమితి సభ్యులు

**పెద్దేముల్, ఏప్రిల్ 21, ప్రభాతవార్త:**
తట్టెపల్లిని మండల కేంద్రంగా ప్రకటించి ఇక్కడి ప్రజల ఆకాంక్షను నెరవేర్చాలని పిఏసిఎస్ మాజీ డైరెక్టర్ ప్రభుకుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెద్దేముల్ మండలం తట్టెపల్లి చౌరాస్తాలో మండల సాధన సమితి అధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరహరదీక్ష శుక్రవారంతో 14వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ప్రభుకుమార్, యంపిటిసి శంకర్ మాట్లాడుతూ అత్యధిక జనాభా కలిగి, విద్య, వైద్యంకు దూరంగా ఉన్న తట్టెపల్లి ప్రాంతం అభివృద్ది నోచుకోవడంలేదని ఆందోళన వ్యక్తం చేశారు. మండలానికి కావలసిన అన్ని అర్హతలున్న తట్టెపల్లిని మండల కేంద్రంగా చేయడంలో ప్రభుత్వం ఎందుకు చిన్నచూపు చూస్తోందని ఆవేదన వ్యక్తంచేశారు. తట్టెపల్లిని మండల కేంద్రంగా ప్రకటించేవరకు తాము పోరాటం కొనసాగిస్తామని స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో మండల సాధన సమితి ఉపాధ్యాక్షులు గోపాల్, ఉపసర్పంచ్ కిష్టప్ప, సభ్యులు పండరి, రాజు, సత్తార్, చంద్రప్ప, రామప్ప, రాములు, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

### మండలంలో ఎనిమిది వడ్ల కొనుగోలు కేంద్రాలు : ఎవో జ్యోతి

**ధారుర్ ఏప్రిల్21, ప్రభాతవార్త :**
ధారుర్ మండలంలో ఎనమిది వడ్ల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు వ్యవసాయ శాఖ అధికారి ఏఓ జ్యోతి తెలిపారు. ధారూర్‌లో మార్కెట్ కమిటీ నాగసముందర్ గ్రామంలో ఐకెపి, మోమిన్ కలాన్, గురుడోట్ల నాగారం, గట్టేపల్లి, ప్రాథమిక వ్యవసాయ సహకారం సంఘం ధారూర్, రాంపూర్, తరిగొప్పులలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం హరిదాసుపల్లి ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్న ట్లు ఏఓ తెలిపారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో తేమశాతం, నాణ్యత ప్రమాణాలు పరీక్షించేందుకు ఏఈఓలను నియమించినట్లు చెప్పారు.

## సన్మార్గంలో నడిపించేదే రంజాన్

**-జడ్పిటిసి ధారాసింగ్**



పెద్దేముల్ ఇఫ్తార్ విందులో పాల్గొన్న నాయకులు, మైనార్టీలు

**పెద్దేముల్, ఏప్రిల్ 21, ప్రభాతవార్త:**
సన్మార్గంలో నడిపించే మార్గదర్శకాలు, సత్యమార్గాలు అన్వేషించేదే పవిత్ర రంజాన్ మాసమని జడ్పిటీసీ ధారాసింగ్ అన్నారు. శుక్రవారం పెద్దేముల్ మండల కేంద్రంలోని జామియా మజీద్‌లో పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకొని జడ్పిటిసి ధారాసింగ్ అధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ధారాసింగ్ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో నెల రోజుల పాటు ఆ అల్లా ఆద్యాత్మిక చింతనతో గడుపుతున్న ముస్లీంలకు తన తరఫున ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట వేసింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, నేటికి ముస్లీం మైనార్టీలు కాంగ్రెస్‌పార్టీ వెన్నంటే ఉన్నారని అన్నారు. హిందు, ముస్లీంలు కులమతాలకు అతీతంగానే పవిత్రమైన రంజాన్ మాసంలో సోదరభావం పెంపొందించుకోవడానికి ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులు ఎంతో దోహదపడతాయని అన్నారు. రంజాన్ పండుగ ఎంతో పవిత్రమైందని, పండుగను శాంతియుతంగా జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బషీరాబాద్ మండల మాజీ జడ్పిటీసీ యం.రాకేష్ మహరాజ్, పెద్దేముల్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పెండ్యాల ప్రవీన్‌కుమార్ గుప్తా, సీనియర్ నాయకులు పి.జనార్ధన్‌రెడ్డి, నర్సిరెడ్డి, డివై నర్సిము లు, టీపీసీసీ మైనార్టీ కన్వీనర్ యండి.రియాజ్, మండల కోఆప్షన్ సభ్యులు నసీర్, మండల మైనార్టీ నాయకులు యండి ఆజంఖాన్, శిబ్లి, ముస్లీం పెద్దలు మొజంఖాన్, యండి గౌస్, నరేష్ రెడ్డి, విద్యాసాగర్, శ్రీనివాస్ రెడ్డి, రాము నాయక్, పాల్గొన్నారు.

### రంగనాయక స్వామి దేవాలయ పునర్నిర్మాణానికి నిధుల కేటాయింపు పట్ల గ్రామస్తుల హర్షం



యంనంపేట్ రంగనాయక స్వామి దేవాలయ పునర్నిర్మాణానికి నిధులు కేటాయించినందుకు మంత్రి మల్లారెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలుపుతున్న చైర్మన్ కొండల్ రెడ్డి తదితరులు.

**ఘట్‌కేసర్ రూరల్, ఏప్రిల్ 21, ప్రభాతవార్త:**
పోచారం మున్సిపల్ యంనంపేట్ శ్రీ భూనీళ సమేత శ్రీ రంగనాయక స్వామి దేవాలయ పునర్నిర్మాణానికి ప్రభుత్వం తరపున 50 లక్షల నిధులు మంజూరు చేసినందుకు చైర్మన్ బి. కొండల్ రెడ్డితో పాటు దేవాలయ కమిటీ సభ్యులు మంత్రి మల్లారెడ్డిని శుక్రవారం కలిసి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర దేవాదాయ శాఖ నుండి 50 లక్షల నిధులు ఖర్చుచేసేందుకు ప్రభుత్వం నుండి ఆమోద ముద్ర లభించడం పట్ల పోచారం మున్సిపల్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు మంత్రిని ఆయన నివాసంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్‌తో పాటు ఆలయ కమిటీ చైర్మన్ పి. రాజేశ్ గౌడ్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంటు బాలేశ్, నాయకులు నర్రీ కాశయ్య, బొక్కా బుచ్చిరెడ్డి, చంద్రారెడ్డి, వెంకటస్వామి తదితరులున్నారు.

### మాస్టర్ నిర్వహణ తప్పని సరి

**జిల్లెడు చౌదరిగూడ, ఏప్రిల్ 21, (ప్రభాతవార్త):** గ్రామాల్లోని ఉపాధి హామీ కూలీలకు తప్పని సరిగా మాస్టర్ తప్పని సరిగా నిర్వహించాలని ఏపిఒ ప్రవల్లిక అన్నారు. శుక్రవారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని వీరన్నపేట, చేడిరెడ్డి ఘనాపూర్ తదితర గ్రామాల్లో ఆమె ఉపాధి హామీ పనులు, నర్సరీలను పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీలతో మాట్లాడుతూ కూలీలు కొలతల ప్రకారం పనులు చేయాలని అన్నారు. కొలతల ప్రకారం పనులు చేస్తే ప్రభుత్వం రోజుకు రూ. 272ల కూలీ చెల్లిస్తుందని ఆయన పెర్కోన్నారు. రైతులు తమ పొలాల్లో ఉపాధి హామీ పథకం ద్వార ఉచితంగ భూ అభివృద్ధి పనులు చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ హన్మంత్‌రెడ్డి, లక్ష్మయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న మహేష్‌బాబు

# తెలంగాణలో టీడీపీకి మంచి రోజులు

**-పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్క ఐలయ్య**



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్క ఐలయ్య

**ఆమనగల్లు, ఏప్రిల్21, ప్రభాతవార్త:**
కార్యకర్తల సంకల్పబలం, పార్టీపట్ల ప్రజల ప్రగాఢ విశ్వాసం, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేపట్టిన విజన్ పాలన దక్షతతో తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశంపార్టీ పునర్‌నిర్మాణానికి దోహదపడుతున్నాయని ఆపార్టీ రాష్ట్రశాఖ ప్రధాన కార్యదర్శి జక్క ఐలయ్య అన్నారు. ఇంటింటికి తెలుగుదేశం పార్టీకి లభిస్తున్న ఆదరణతో రాష్ట్రంలో తెలుగుదేశంపార్టీకి మంచి రోజులు వచ్చాయని భరోసా కల్గుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఆమనగల్లు పట్టణంలోని ప్రైవేటు ఫంక్షన్ హాలులో శుక్రవారం కల్వకుర్తి నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల విస్తృత సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరైనారు. నియోజకవర్గ కోఆర్డినేటర్ అండేకర్ యాదిలాల్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జక్క ఐలయ్య, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ పార్టీ ఇంచార్జీ రాములు, అచ్చంపేట నియోజకవర్గం ఇంచార్జీ మోపతయ్యలు హాజరైనారు. ఈసంధర్భంగా ఐలయ్య మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ది పథంలోకి తీసుకువచ్చిన ఘనత టీడీపీకి దక్కుతుందన్నారు. స్వయంశక్తితో ఎదిగిన తెలుగుదేశంపార్టీ బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం పాటుపడిందన్నారు. టీడీపీ ప్రభుత్వ హాయంలో అనేక సంస్కరణలు, సాహసోపేతమైన నిర్ణయాలు తెలుగు ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయాయన్నారు. కార్యకర్తలతో పాటు, ప్రజలలో పార్టీకి ఎనలేని ఆదరణ ఉందని, అదే విశ్వాసంతో తిరిగి టీడీపీ బలోపేతానికి బీజాలు పడుతున్నాయన్నారు. తెలుగు రాష్ట్రాలలో టీడీపీ చేసిన అభివృద్ది ఏప్రభుత్వాలు చేయలేకపోతున్నాయని పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలని నాగర్‌కర్నూల్ పార్లమెంట్ పార్టీ ఇంచార్జీ రాములు, అచ్చంపేట నియోజకవర్గం ఇంచార్జీ మోపతయ్యలు కోరారు. గ్రామ గ్రామాన తెలుగుదేశంపార్టీకి అభిమానులు ఉన్నారని, వారిని క్రియాశీలకంగా వినియోగించుకుంటే తప్పకుండా వచ్చే ఎన్నికలలో టీడీపీ సత్తా చాటగలదని వారు పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల నాటికి కల్వకుర్తి నియోజకవర్గంలో టీడీపీ పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా కార్యచరణను రూపొందించుకుని ముందుకు సాగుతున్నట్లు నియోజకవర్గ కోఆర్డినేటర్ అండేకర్ యాదిలాల్ సమావేశంలో పునరుద్ఘటించారు. ఇంటికి ఇంటికి తెలుగుదేశంపార్టీ కార్యక్రమాన్ని నిర్విరామంగా పార్టీ శ్రేణులతో సమన్వయంతో కలిసి నిర్వహిస్తున్నామని, ప్రజల నుండి కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తుందన్నారు. అనంతరం ఆమనగల్లు టీడీపీ సీనియర్ నాయకులు ముఖ్య అతిథులకు శాలువాతో సత్కరించి సన్మానించారు. కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు కండె సత్యం, ఫోటోస్టూడియో ఖాదర్, ఎంగలి శ్రీధర్, కాలె మల్లయ్య, కండె భాస్కర్, గాజుల పద్మనాభం, గుండ్రాతి కుమార్‌గౌడ్, పోలెపల్లి మాజీ సర్పంచ్ సత్యంయాదవ్, పూసలి వెంకటేశ్, బాబా, నరసింహ్మా, ఆనంద్, తిమ్మయ్య, వజ్రలింగం, చలిచీమల పెంటయ్య, శీలం వెంకటయ్య, ప్రేమ్‌రాజ్, కానుగుల శేఖర్, తోట నరేశ్‌యాదవ్, వెంకటేశ్‌గౌడ్, శేఖర్‌యాదవ్, శివచారి, అనిల్‌గౌడ్, సురేష్ తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం రెడ్డి కార్పోరేషన్‌ను ఏర్పాటు చేయాలి

**-రెడ్ల ఆత్మీయ సమ్మేళన పోస్టర్‌ను ఆవిష్కరించిన నాయకులు**

**శామీర్‌పేట, ఏప్రిల్ 21, ప్రభాతవార్త**
ఎన్నికల మెనిఫెస్టో 2018లో పెట్టిన విధంగ టిఆర్ఎస్ ప్రభుత్వం రెడ్డి కార్పోరేషన్‌ను ఏర్పాటు చేయాలని రెడ్డి సంఘం నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని దేవరయాంజాల్‌లో రామాలయం వద్ద రెడ్ల ఆత్మీయ సమ్మేళనం పోస్టర్‌ను వారు ఆవిష్కరించారు. ఈ నెల 23న కీసరలోని కెబిఆర్ గార్డెన్స్‌లో రెడ్ల ఆత్మీయ సమ్మేళనం జరుగుతుందని రెడ్డి సామాజిక వర్గం అందరు కూడ పాల్గొని విజయవంతం చేయాలని నాయకులు కోరారు. పెద్ద ఎత్తున పాల్గొని రెడ్డి సత్తా చాటి రెడ్డి కార్పోరేషన్ ఏర్పాటు చేసేలా ప్రభుత్వంపై వత్తిడి తీసుకరావాల్సిన అవసరం ఉందని అందరు పాల్గొని విజయవంతం చేయాలని పలువురు నాయకులు కోరారు. పోస్టర్‌ను ఆవిష్కరించిన వారిలో రెడ్డి ఐకెపి నాయకులు ఫైల్ల హరినాథ్‌రెడ్డి, తుమ్మల మధుక్‌రెడ్డి, పీసరి మల్లారెడ్డి, కంకణాల రామచంద్రారెడ్డి, తూపల్లి కృష్ణారెడ్డి, పడమటి వెంకట్‌రెడ్డి, మద్దూరి మధుసూదన్‌రెడ్డిలు పాల్గొని పోస్టర్‌ను ఆవిష్కరించటం జరిగింది. దీనిలో దేవరయాంజాల్ రెడ్డి సంఘం అధ్యక్షులు కట్ట శశిధర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి నాగిరెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, రెడ్డి సంఘం సభ్యులు పన్నాల సుధాకర్‌రెడ్డి, భీమిడి జైపాల్‌రెడ్డి, పట్నం నర్సింహ్మారెడ్డి, పిన్నింటి ధర్మారెడ్డి, బెంబడి రాంరెడ్డి, భీమిడి బుచ్చిరెడ్డి, భీమిడి చిత్తంరెడ్డి, వంగేటి నర్సింహ్మారెడ్డి, భీమిడి నితిన్‌రెడ్డి, పాల్గొన్నారు.



దేవరయాంజాల్‌లో రెడ్ల ఆత్మీయ సమ్మేళన పోస్టర్‌ను ఆవిష్కరించిన రెడ్డి ఐకెపి నాయకుల దృశ్యం

## టిఎస్‌పిఎస్‌సి బోర్డును పూర్తిగా ప్రక్షాళన చేయాలి : శివకృష్ణ



డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఏబీవీపీ నాయకులు

**యాచారం, ఏప్రిల్ 21 ప్రభాతవార్త**
టిఎస్‌పిఎస్‌సి బోర్డును రద్దు చేసి పూర్తిగా ప్రక్షాళన చేయాలని, టిఎస్‌పిఎస్‌సి చైర్మన్, సెక్రటరీ, బోర్డు సభ్యులను అరెస్టు చేసి విచారణ చేయాలని, ఈ విషయంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దొంతగాని శివకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మండల కమిటీ ఆధ్వర్యంలో డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ యువకులు తెలంగాణ రాష్ట్రం వస్తే ఉద్యోగాలు వస్తాయని జీవితాలు బాగుపడతాయని కోటి ఆశలతో తెలంగాణ ఉద్యమం కొనసాగించి అక్రమ కేసులు భరించి జైళ్లతో చెలిమి చేసి ప్రాణత్యాగాలు చేసి సాధించుకున్నామన్నారు. సాధించుకున్న తెలంగాణలో నియామక పరీక్షలు నిర్వహించాల్సిన భాద్యత గల టిఎస్‌పిఎస్‌సి పేపర్లు అమ్ముకునే దౌర్భాగ్యమైన పరిస్థితికి దిగజారిందని, టిఎస్‌పిఎస్‌సి నిర్వహించిన అనేక పరీక్షల్లో పేపర్ లీకేజిలు జరిగినప్పటికీ రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించకపోవడం నిరుద్యోగుల దౌర్భాగ్యమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగుల పాలిట శాపంగా మారిందన్నారు. ఖాళీగా ఉన్న నియామకాలు భర్తీ చేయడంలో టిఎస్‌పిఎస్‌సి విఫలమైందన్నారు. ఇప్పటి దాకా లీకేజికి భాద్యత వహిస్తూ బోర్డు చైర్మన్, సెక్రటరీ, సభ్యులు రాజీనామా చేయకపోవడం సిగ్గుచేటని, రాజకీయాలపై స్పందించే ముఖ్యమంత్రి 30 లక్షల మంది నిరుద్యోగుల జీవితాలు రోడ్డున పడినా స్పందించలేదంటే, బోర్డును రద్దు చేయాలంటే దీని వెనుక సీఎం కుటుంబ సభ్యులు, మంత్రులు, బిఆర్ఎస్ నాయకుల హస్తం ఉందని స్పష్టమవుతుందన్నారు. దీనిపై ప్రభుత్వం తన చిత్తశుద్దిని నిరూపించుకోవాలంటే సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ యువతకు న్యాయం జరిగే వరకు ఏబీవీపీ పోరాటం సాగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మించా సందీప్, జగదీష్, కిరణ్, వంశీ, ప్రశాంత్, శివ పాల్గొన్నారు.

## కాలనీల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి వార్డు కమిటీ సమావేశాలు: చైర్మన్

**ఘట్‌కేసర్ రూరల్, ఏప్రిల్ 21, ప్రభాతవార్త:**
దోమల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపల్ పరిధిలోని 11, 12 వార్డుల్లో శుక్రవారం వార్డు కమిటీ సమావేశాలు జరిగాయి. అన్నోజిగూడలో జరిగిన వార్డు కమిటీ సమావేశంలో చైర్మన్ పాల్గొని మాట్లాడుతూ విద్యుత్, పారిశుధ్యం, దోమల నివారణతో పాటు తాగునీటి సమస్యను పరిష్కరిస్తామని అన్నారు. అంతకు ముందు వార్డులో పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బంధం కుంట, మిరాలం కుంటల్లో దోమల నివారణకు అయిల్ బాల్స్ వేస్తున్నట్లు తెలిపారు. తడి పొడి చెత్తను వేర్వేరుగా చేసి మున్సిపల్ చెత్త బండిలోనే చెత్తను వేయాలని గ్రామస్తులను కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, కమిషనర్ ఎ. సురేశ్, స్థానిక కౌన్సిలర్ నల్లవెల్లి లక్ష్మీ, బీఆర్ఎస్ మున్సిపల్ ప్రధాన కార్యదర్శి శేఖర్ ముదిరాజ్, నాయకులు బోయపల్లి రాజేశ్వర్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, ఎన్. మురళి, సహదేవ్ తదితరులు పాల్గొన్నారు. సంస్కృతి టౌన్‌షిప్‌లోని 12 వ వార్డులో స్థానిక మున్సిపల్ కౌన్సిలర్ బెజ్జంకి హరిప్రసాద్‌రావు అధ్యక్షతన జరిగిన వార్డు కమిటీ సమావేశంలో సమస్యలపై చర్చించినట్లు తెలిపారు. కాలనీలో పచ్చదనం, పారిశుద్ధ్యం తదితర అంశాలపై చర్చించినట్లు కౌన్సిలర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు దాసరి శంకర్ తదితరులున్నారు.



పోచారం మున్సిపల్ 11 వ వార్డు కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడుతున్న చైర్మన్ బి. కొండల్ రెడ్డి.

## వేసవి సెలవులను సద్వినియోగం చేసుకోవాలి

**- ఫరూఖ్‌నగర్ జడ్పీటీసీ వెంకట్‌రాంరెడ్డి**



అంబేద్కర్, సావిత్రిబాయ్ పూలే చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న జడ్పీటీసీ, ఉపాధ్యాయులు

**షాద్‌నగర్, ఏప్రిల్ 21, (ప్రభాతవార్త) :** రెండు రోజుల్లో రాబోతున్న వేసవి సెలవులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఫరూఖ్‌నగర్ జడ్పీటీసీ వెంకట్‌రాంరెడ్డి అన్నారు. శుక్రవారం ఫరూఖ్‌నగర్ మండలంలోని కమ్మదనం గురుకుల పాఠశాలలో ఇంఫాక్ట్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఫరూక్‌నగర్ జడ్పీటీసీ వెంకట్‌రాంరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, సావిత్రిభాయి పూలే చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళుర్పించారు. అనంతరం ఆయన విద్యాయర్థులనుద్దేశించి మాట్లాడుతూ... వేసవి సెలవులను ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకొని, విద్యారంగంలో మరింత రాణించాలని అన్నారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ తన బాల్యాన్ని గుర్తు చేసుకుంటూ విద్యార్థులకు పలు సూచనలు, సలహాలు తెలియజేశారు. అదేవిధంగా ప్రస్తుతం విద్యార్థులకు ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. అదేవిధంగా పాఠశాల ప్రిన్సిపల్ విద్యుల్లత మాట్లాడుతూ... విద్యార్థునీలు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. అలాగే సెలవులలో తమకు ఇచ్చిన హోమ్ వర్క్‌ను సకాలంలో పూర్తిచేసి పాఠశాల రీ ఓపెనింగ్ డే రోజు తప్పనిసరిగా రావాలని సూచించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలతో తమకు ఉన్న అనుబంధాన్ని పంచుకున్నారు. అనంతరం విద్యార్థులు వేసవి సెలవులకు తమ తమ తల్లిదండ్రులతో కలిసి తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌ఎఫ్‌సీనగర్‌లో ముస్లింలకు ఇఫ్తార్ విందు

**ఘట్‌కేసర్, ఏప్రిల్ 21, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్ మున్సిపల్ ఎన్‌ఎఫ్‌సీనగర్‌లో ముస్లీం సోదరులకు ఇఫ్తార్ విందు నిర్వహించారు. మున్సిపల్ 2వ వార్డు కౌన్సిలర్ కొమ్మగోని రమాదేవి మహిపాల్‌గౌడ్ ఆధ్వర్యంలో స్థానిక మస్జీదు ఆవరణలో రంజాన్ సందర్భంగా ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. మున్సిపల్ వైస్ చైర్మన్ పలుగుల మాధవరెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి ముస్లీం సోదరుల ప్రత్యేక ప్రార్ధణల అనంతరం పళ్లు తినిపించారు. పవిత్ర రంజాన్ మాసంలో ముస్లీం సోదరులు భక్తి, శ్రద్దలతో ఉపవాసదీక్షలు కొనసాగిస్తున్నారని వారికి ఇఫ్తార్ ఇవ్వడం ఆనందదాయకమని స్థానిక కౌన్సిలర్ రమాదేవి పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్లు బండారి అంజనేయులుగౌడ్, షేక్ జహంగీర్, కోఆప్షన్ సభ్యులు ఎస్‌కె.శౌకత్‌మియా, మాజీ వార్డుసభ్యులు బద్దకొండ శివయ్య, మస్జీదు కమిటీ అధ్యక్షులు మౌలాలి, 2వవార్డు బీఆర్ఎస్ అధ్యక్షులు జనగామ యాదగిరిరావు, నాయకులు పల్లె విజయ్‌గౌడ్, రిజ్వాన్, అజీజ్, ఎస్‌డి. బాషా, శివ, సలీం తదితరులు పాల్గొన్నారు.



ఎన్‌ఎఫ్‌సీనగర్‌లో ఇఫ్తార్ విందులో పాల్గొన్న మున్సిపల్ వైస్‌చైర్మన్ మాధవరెడ్డి, కౌన్సిలర్ రమాదేవి

## దుర్వాసనపై పర్యావరణవేత్త విచారణ



అవుశాపూర్‌లో గృహ సముదాయలకు అతి దగ్గరలో వేపగింజలు ఆరబెట్టడంతో తీవ్ర దుర్వాసన వస్తుందని చేసిన ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టిన శాస్త్రవేత్త మహేశ్ తదితరులు.

**ఘట్‌కేసర్ రూరల్, ఏప్రిల్ 21, ప్రభాతవార్త:**
మండలంలోని అవుశాపూర్ గ్రామంలో నివాస గృహ సముదాయాలకు సమిపంలో వేపగింజలు ఆరబెట్టుతుండటంతో గోల్డెర్ వ్యాలీ కాలనీవాసులు పంచాయతీకి ఫిర్యాదు చేయగా పర్యావరణ శాస్త్రవేత్త మహేశ్ శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా పర్యావరణ శాస్త్రవేత్త మహేశ్ మాట్లాడుతూ వేపగింజలు గృహానివాస సముదాయాలకు సమిపంలో వేపగింజలు ఆరబెట్టడం వల్ల తీవ్ర దుర్వాసన వస్తుందా రాదా అనేది మూడు రోజుల వ్యవధిలో నివేదిక ఇస్తానని తెలిపారు. కాలనీవాసులకు ఇబ్బందులు సృష్టిస్తున్న సదరు యాజమానికి పంచాయతీ నుండి నోటీస్ పంపించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ శాస్త్రవేత్త మహేశ్‌తో పాటు గ్రామ నాయకులు ఏనుగు మశ్చేందర్ రెడ్డి తదితరులున్నారు.

## ఉగ్రదాడిలో మృతిచెందిన వీరజవాన్లకు నివాళులు



ఘట్‌కేసర్ మండల కార్యాలయం ముందు వీరజవాన్లకు శ్రద్ధాంజలి ఘటిస్తున్న ఎంపిపి సుదర్శన్‌రెడ్డి తదితరులు

**ఘట్‌కేసర్, ఏప్రిల్ 21, ప్రభాతవార్త:**
దేశ రక్షణ కోసం సేవలు అందిస్తున్న సైనికులపై ఉగ్రవాదులు దాడి చేయడం హేయమైన చర్య అని ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండల పరిషత్ కార్యాలయ ఆవరణలోని మహాత్మాగాంధీ విగ్రహం వద్ద శుక్రవారం ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్ ్పయిన వీరజవాన్ల చిత్రపటానికి ఆయన పూలమాళ వేసి నివాళులు అర్పించారు. జమ్మూకశ్మీర్‌లోని పూంచ్‌లో సైనికులు వెళ్తున్న ట్రక్కుపై తీవ్రవాదులు దాడి చేయడంతో ఐదుగురు జవాన్లు మృతి చెందారని మరొక సైనికుడు గాయపడ్డారని పేర్కొన్నారు. సైనికులు మన్‌దీప్‌సింగ్, దేబాశిష్‌బస్వాల్, కుల్వంత్‌సింగ్, హరిక్రిషన్‌సింగ్, సేవక్‌సింగ్‌లు ప్రాణాలు కోల్ ్పయారని వారి వీరమరణానికి సంతాపంగా రెండు నిముషాలు మౌనం పాటించారు. ఈకార్యక్రమంలో సీబీఎఫ్‌సీ సభ్యులు కొమ్మిడి మహి పాల్‌రెడ్డి, ఉపసర్పంచులు మాయ నరేశ్, రవికుమార్, వార్డుసభ్యులు గుండ్ల అంజనేయులు, సొసైటీ మాజీ డైరక్టర్ జవాజి సత్తయ్య, నాయకులు ప్రవీ ణ్‌రెడ్డి, హరినాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు శ్రీశైల మల్లికార్జున స్వామి వీధి నాటకం

**బొంరాస్‌పేట్, ఏప్రిల్21, ప్రభాతవార్త :**
శ్రీశైల మల్లికార్జునస్వామీ వీధినాటకం బొంరాస్‌పేట్ మండలం ఏర్పుమళ్ళ గ్రామంలో నేటి నుండి ఆరు రోజులపాటు నిర్వహించడం జరుగుతుందని నాటకోపాధ్యాయుడు పంతులు చంద్రయ్యతెలిపారు. ఈ నెల 22వ తేది నుండి మే నెల 2వ తేది వరకు పంచరంగుల విద్యుత్ దీపాలతో, మధురమైన రాగములతోఈ వీధినాటకం నిర్వహించడం జరుగుతుందన్నారు. మొదటి రోజు శనివారం రాత్రి త్రిమూర్తుల సభ, ఆదిరెడ్డికి ఆరుమంది కుమారుల జన్మించుట జరుగుతుందన్నారు. సోమవారం నాడు రెండవ రోజు ఆదిరెడ్డి సంతానంలోబడి దాన ధర్మలను మరుచుట కలగంగరాజు ఆదిరెడ్డి దంపతులను మెడలుబట్టి దొబ్బుట వరకు, మూడవరోజు బుధవారం నాడు ఆదిరెడ్డి కట్టెలను అమ్ముట నుండి సంగన్న, మల్లన్న మైసమ్మతో యుద్ధం చేయుట వరకు జరుగును. నాల్గవ రోజు వుక్రవారం నాడు ఎరుకలసాని ప్రవేశం నుండి మల్లన్న, పద్మాక్షి వ్యవసాయం చేయుట వరకు జరుగుతుందన్నారు. ఐదవ రోజు ఆదివారం నాడు మల్లన్న వ్యవసాయం చేయుట నుండి మల్లన్న భ్రమరాంభ వివాహం వరకు. ఆరవ రోజు మంగళవారం నాడు మల్లన్న కాలసేనని, కనకసేనుని యుద్ధం నుండి మల్లన్న శిరస్సు పగలగొట్టడంతో బాదతాళలేక శిలారూపం దాల్చడంతో ఈ వీధినాటకం ముగుస్తుందని అయన తెలిపారు. భక్తులు, గ్రామప్రజలు అధికసంఖ్యలో పాల్గోని విజయవంతం చేయాలని నాటకోపాధ్యాయులు పంతులు చంద్రయ్య కోరారు.

## వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించండి



తహసీల్ధార్‌కు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

**బొంరాస్‌పేట్, ఏప్రిల్21, ప్రభాతవార్త :**
బొంరాస్‌పేట్ మండల కాంగ్రేస్‌పార్టీ అధ్యక్షులు నర్సిములుగౌడ్, నాయకులు వరికొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని తహసీల్దార్ షర్మిలకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన వరి ధాన్యంను కొనుగోలు చేసేందుకుగాను ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాలనుప్రారంభించి రైతులను ఆదుకోవాలన్నారు. రైతులు తమ ధాన్యంను పంటపొలాల దగ్గర ఉన్న కల్లాలోనే పెట్టుకోవడం జరిగిందని, వర్షాల వలన నష్టం జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలనివారు కోరారు. అనంతరం ఉపాధిహమీద్వార నిర్వహించిన పనులకు సంబంధించి కూలీలకు డబ్బులు రాకపోవడంతో కూలీలు కాంగ్రేస్‌పార్టీ నాయకులకు విన్నవించారు. వారు అధికారులను అడగాగ త్వరలోనే డబ్బుల కూలీలకు చెల్లిండం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున్, కిష్టప్ప, రాములు, సంతోష్ కుమార్, మల్లేష్, పార్టీనాయకులు, కార్యకర్తలు పాల్గోన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**యాచారం, ఏప్రిల్ 21 ప్రభాతవార్త**
మండలంలోని చింతుల్ల ఇండస్ట్రియల్ ఫీడర్ పరిధిలో విద్యుత్ మరమ్మత్తులు, విద్యుత్ తీగలకు తగలే చెట్ల కొమ్మలను తొలగిస్తున్నందున నేడు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ఇండస్ట్రియల్ ఫీడర్ పరిధిలోని ఫ్యాక్ట్రీలు, రైస్ మిల్లులకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ సందీప్ శుక్రవార ం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు విషయాన్ని గుర్తించి విద్యుత్ సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు.

## బావిలో పడి వ్యక్తి మృతి

**మేడ్చల్ ఏప్రిల్21, ప్రభాతవార్త :**
మేడ్చల్ మండల పరిధిలోని పూడూరు గ్రామానికి చెందిన ఈటబోయిన మహేందర్ (36) రావల్‌కోల్ గ్రామంలోని ఓ బావిలో పడి మృతి చెందారు. తన అత్తగారి ఊరైన రావల్‌కోల్ గ్రామానికి వెళ్లిన అతడు బావిలో పడి మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కొడుకులు న్నారు. సమాచారం అందుకున్న మేడ్చల్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని బటయకు తీసి పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు.